RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 28 పేజీలు: 08 శనివారం 12 జూలై 2025

## మండలానికి 4-6 సర్వేయర్లు..

ప్రజా గొంతుక డెస్క్ ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పంచాయతీ అధికారిని (జీపీవో), ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరు మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు నియమించనున్నట్టు మంత్రి తెలిపారు.ఇందులో భాగంగా శిక్షణ పొందిన సర్వేయర్లకు ఈ నెల 27న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జేఎన్‌టియు ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఫలితాలను ఆగస్టు 12న ప్రకటిస్తారు. అర్హత సాధించిన అభ్యర్థులకు 40 రోజుల అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు.లైసెన్స్‌డ్ సర్వేయర్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 10 వేల మంది అభ్యర్థులు స్పందించారు.



## అసెంబ్లీలో ఎన్ని రోజులైనా చర్చకు సిద్ధం



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, నీటి వాటాల్లో నిజానిజాలను తేల్చేందుకు దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డికి నచ్చిన తేదీల్లో అసెంబ్లీలో చర్చ పెట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'శాసనసభలో చర్చకు మేం సిద్ధం. కానీ ఒకటే షరతు! మైక్ కట్ చేయవద్దు.. అసెంబ్లీని వాయిదా వేసి పారిపోవద్దు. ఎన్ని రోజులైనా ఎన్ని గంటలైనా చర్చిద్దాం' అంటూ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రికి బేసిన్‌లు తెల్వయి.. సాగునీటి మంత్రికి బేసిక్‌లు తెల్వయి అంటూ ఎద్దేవాచేశారు.




## 'ఆ ఫాస్టాగ్‌లు ఇక పనిచేయవు'..

ప్రజా గొంతుక డెస్క్ లూజ్ ఫాస్టాగ్‌పై నేషనల్ హైవేస్ ఆథారిటీస్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. విండోషీల్డ్‌పై అతికించకుండా టోల్‌గేట్ల వద్ద వ్యక్తిగతంగా చూపించే ఫాస్టాగ్‌లను బ్లాక్ లిస్టులో పెట్టనున్నట్టు తెలిపింది.లూజ్ ఫాస్టాగ్స్ వల్ల టోల్ ప్లాజాల వద్ద ఆలస్యం కావడం, టోలింగ్ వ్యవస్థ దుర్వినియోగం, రద్దీ పెరగడం, ఇతరులకు అనవసర జాప్యాలు కలిగిస్తున్నట్టు ఎన్‌హెచ్‌ఏఐ గుర్తించింది. వీటిని బ్లాక్ చేయడం ద్వారా టోల్ వ్యవస్థను మరింత మెరుగుపర్చనుంది.వాహనాల విండ్‌స్క్రీన్‌లపై ఫాస్ట్‌ట్యాగ్‌లను తప్పనిసరి చేసిన దాదాపు సంవత్సరం తర్వాత, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా శుక్రవారం నాడు లూజ్ ఫాస్టాగ్‌లను బ్లాక్‌లిస్ట్ చేయడం జరుగుతుందని ప్రకటించింది

## రామచంద్రావుకి బిజెపి అధ్యక్ష పదవా

### అభ్యంతరం వ్యక్తం చేసిన డిప్యూటీ సిఎం భట్టి




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'హెచ్‌సీయూలో రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్ రావు కారణం. ఆయనకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవితో రివార్డు ఇచ్చారు. బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలి. రోహిత్ వేముల ఆత్మహత్యకి కారణమైన సుశీల్ కుమార్‌కి ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం ఇచ్చారు. ఇది వ్యవస్థాగత హత్య. ఏబీవీపీ నాయకులతో కలిసొచ్చి రామచందర్ రావు ధర్నా చేశారు.ఢిల్లీ నుంచి రామచందర్ రావు పెద్ద ఎత్తున ఒత్తిడి చేసి రోహిత్ వేములను డిస్మిస్ చేయించారు. దేశ ద్రోహం కేసులు పెట్టించారు. ఈ వేధింపులకు వ్యతిరేకంగా రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ ఆదేశించారు. రోహిత్ వేముల కేసును రీ ఓపెన్ చేస్తున్నాం. కోర్టు అనుమతి కోసం అభ్యర్థన పెట్టాం. దోషులకు తగిన శిక్షలు పడాలి. ప్రతీ ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి ఉండాలి. వివక్ష ఉండకూడదు' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలి



ప్రజా గొంతుక డెస్క్ జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేడు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది.జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరు అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివఅద్ధి కూడా తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని, గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సిఎం సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అర్హత లేదని గతంలో తానే చట్టం తీసుకొచ్చానని గుర్తు చేశారు. జనాభా నియంత్రణ కాదు..జనాభా నిర్వహణ చేయాలి అని చెప్పారు

## రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

ప్రజా గొంతుక డెస్క్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు బీజేపీ బిగ్ షాకిచ్చింది. కొన్ని రోజుల క్రితం ఆయన బీజేపీకి రాజీనామా చేయగా.. తాజాగా ఆయన రాజీనామాను బీజేపీ జాతీయ అధిష్టానం ఆమోదించింది.బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ నేషనల్ సెక్రటరీ అరుణ్ సింగ్ పేరుతో ఈ ప్రకటన విడుదలైంది. రాజీనామా సందర్భంగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను ప్రకటనలో తప్పుపట్టారు. అవి పూర్తిగా అసంబద్ధమైనవని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికపై రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రామచందర్ రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై నిరసనగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి తాను నామినేషన్ వేయాలని ప్రయత్నించగా, అడ్డుకున్నారని ఆయన ఆరోపిస్తూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి రాజీనామా లేఖ పంపించారు. తాజాగా ఆ లేఖను అధిష్టానం ఆమోదించింది.



## విశాఖలో 'అల్లు అర్జున్' మల్టీప్లెక్స్




ప్రజా గొంతుక డెస్క్ నార్బిట్ మాల్ నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు ఆ యాజమాన్యం చకచకా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఇనార్బిట్ మాల్‌లో ఆసియన్ అల్లు అర్జున్ మల్టీ ప్లెక్స్ పనులు తాజాగా ప్రారంభించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 12 జూలై 2025

# ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల జిల్లా శుక్రవారం ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్ అన్నారు. జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. అనిత, ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని చెన్నూర్ మండలం ఎల్లక్కపేట గ్రామంలోని టస్సార్ ఫామ్,, బేసిక్ సీడ్ మల్టిప్లికేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్, చెన్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం, భీమారం మండల కేంద్రంలోని మ్యాట్రిక్స్ ఆయిల్ ఫాం నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేసేలా, సాగు విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల కొరకు అందించే పథకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా వివరాలు తెలియచేయాలని, నాణ్యత గల ఆయిల్ ఫామ్ మొక్కలను రైతులకు అందించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారునస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో సోమిశెట్టి రామయ్య అనే రైతు తనకు ఉన్న భూమిలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, సొరకాయ, టమాటో ఇతర కూరగాయల రకాల సాగు, ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు తాను సాగు చేస్తున్న పంటల వివరాలు అధికారులకు తెలియజేశారు. కూరగాయల సాగుకు 50 శాతం రాయితీ, శాశ్వత పందిరి, మల్చింగ్ సాగుకు 50 శాతం రాయితీ, బిందు సేద్యం పరికరాలపై 90 రాయితీ లభించిందని, తన పంట సాగుకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని తెలిపారు. ఉద్యాన శాఖ పథకాల లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పట్టు పరిశ్రమ అధికారి పార్వతి, అధికారులు రావుల తిరుపతి, అరుణ్, సహజ, కళ్యాణి, అర్చన, శాస్త్రవేత్త కిరణ్ కుమార్, మ్యాట్రిక్స్ సంస్థ ప్రతినిధి, బిందు సేద్యం కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజా రక్షణకు ముందస్తు చర్యలు

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల కలెక్టరేట్ జులై 11, శుక్రవారం ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు సంభవించినప్పుడు ఏర్పడే వరదలు, విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరదలు, విపత్తులు సంభవించినప్పుడు సహాయం కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నం.08736-250501 లో సంప్రదించవచ్చని, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు సైతం వినియోగదారులు ఈ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన డాక్యుమెంట్లను వాట్సాప్ నం.9492120078 కు పంపించాలని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలి.

జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్. ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



గ్రామాలలో కుక్కలు పెరిగి గొర్రెలు, మేకలపై దాడి చేసి చంపుతున్నాయని వాటి నియంత్రణపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంటజిఎంపిఎస్ఊ వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని కోరారు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలని కి చెందిన కోరే బాబు,ఆల్లి బిక్షపతి గొర్రెల మంద పై కుక్కలు దాడి చేయగా 11 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యాయి, నాలుగు గొర్రెలు చనిపోవడం జరిగింది, విషయం తెలుసుకొని జిఎం పిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, స్థానిక వెటర్నరీ డాక్టర్ మంజుల్ గారి కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా గాయపడిన గొర్రెలకు చికిత్స అందించారు, అనంతరం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో గొర్రెల మందల పై కుక్కలు దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు, ఉమ్మడి రాష్ట్రంలో గొర్రెలకు,మేకలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించేదని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క గొర్రె కూడా ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించలేదని అన్నారు, ప్రత్యేక రాష్ట్రంలో గొర్రెల కాపరులకు ఒరిగిందేమీ లేదని ఆయన మండిపడ్డారు, ప్రతి సంవత్సరం గొర్రెలకు ఉచితంగా మూడుసార్లు నటల మందు పంపిణీ చేసేదని, కానీ సంవత్సరం కాలం నుండి నటల మందు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు, ప్రభుత్వ పశు వైద్యశాలలో సరైన మందులు లేక పెంపకం దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు, గొర్రెలు కుక్కల దాడిలో, యాక్సిడెంట్లో, అనేక విధాలుగా చనిపోయిన గొర్రెలకు మూగజీవాలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, ఇప్పటికైనా కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయిని నాగరాజు, మంగ జగన్, కుక్కల సతీష్ తదితరులు ఉన్నారు.

# మర్రిగూడ మండల కేంద్రంలో,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం :

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల




గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఆదివారం అనగా 13/07/2025 రోజున ఉదయం 8 గంటలకు మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించనున్నారని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ తెలిపారు. కావున 50 సంవత్సరాల పైబడి కంటి సమస్యలు ఉన్నవారందరికీఉచిత కంటి పరీక్షలు నిర్వహించుచున్నారు.ఆపరేషన్ అవసరమైన వారికి అక్కడినుండి హైదరాబాదుకునేరుగా ఉచితంగా బస్సులలో ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ చేయించనున్నారు. కావున ఇట్టి మహోత్తరమైన కార్యక్రమాన్ని మర్రిగూడ మండల గ్రామస్తులు అందరూసద్వినియోగం చేసుకోగలరు. వారి వెంట వారి యొక్క ఆధార్ కార్డును మరియు ఆన్లైన్ రేషన్ కార్డు తీసుకొని మర్రిగూడ సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నిర్వహించు ఉచిత కంటి శిబిరమునకు హాజరు కాగలరని తెలిపారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్
నర్సంపేట




కాషాయ కాంతిలో ఒక రేణువు గుండె నిండుగా కాషాయ కమలం నింపుకున్న ఈ మన జన హృదయ నేత కమల ఛత్రపతి తను నమ్మిన సిద్ధాంతం కోసం తన ప్రాణాలు ,జీవితాన్ని లెక్క చేయకుండా పోరాటం చేసే యోధుడుతన ఇంటి పేరు కాషాయంగా మార్చుకొని అహర్నిశలు భరతమాత సేవ చేయడం కోసం కృషి చేస్తున్న భరతమాత ముద్దుబిడ్డ కేంద్ర మంత్రిబండి సంజయ్ అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

# ఈ సంవత్సరము విద్యార్థులు లేకపోవడము వలన మూత బడిన శేషం పల్లి ప్రాథమిక పాఠశాల...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 11( ప్రజా గొంతుక):



పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి జి.సురేష్ ఉదయం సందర్శించి ఆ గ్రామ పెద్దలైన మాజీ పి ఎ సి ఎస్ చైర్మెన్ గారైన తిమ్మారెడ్డి , మాజీ సర్పంచ్ గారైన ప్రతాప్ మరియు ఇతర గ్రామ పెద్దలను కలిసి పాఠశాలకు విద్యార్థులను పంపినట్లయితే మళ్ళీ పాఠశాలను మూసివేయ కుండా నిర్వహిస్తామని తెలియజే యడం జరిగింది. గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లి దండ్రులు కూడా వారి అంగీకారమును తెలపడము జరిగింది. కావున గ్రామ పెద్దలు శేషం పల్లి పాఠశా లను తిరిగి పునః ప్రారంభం చేయడానికి విద్యార్థులు బడికి పంపిస్తూ అన్ని రకాలుగా సహాయ సహకారములు అందించడానికి సిద్ధముగా ఉన్నందున పాఠశాలను సోమవారం రోజు పునః ప్రారంభ ము చేయడానికి అన్నీ ఏర్పాట్లు చేయడము జరిగిందని మండల విద్యాధికారి సురేష్ తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమ ములోపంచాయతీకార్యదర్శి .అంగన్వాడి టీచర్ అనిత , పరమన్న సిఆర్పి లు తదితరులు పాల్గొన్నరు.



# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నబాసు హనుమంతు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 11 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఘనంగా జనగామ ఎమ్మెల్యే

## "పల్లా రాజేశ్వర్ రెడ్డి" పుట్టిన రోజు వేడుకలు

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై-11:

జనగామ శాసనసభ్యులు డా.శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి 60వ జన్మదినం పురస్కరించుకున్న సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లా జనగామ ప్రజల నిలువెత్తు నిదర్శనం అని అటువంటి పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అన్నారు, జన్మదిన వేడుకలో భాగంగా మద్దూరు మండల ప్రజల తరపున పల్లా అభిమానుల తరుపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు సుదర్శన్,రవీందర్ రెడ్డి, స్రవంతి పర్శరాములు, మాజీ ఎంపిటిసి సమ్మయ్య, టౌన్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లేషం, సీనియర్ నాయకులు ఐలయ్య, అందె భూపతి, కనకరాజు, నల్ల బాల్ రెడ్డి, గవ్వల గణేష్, భాస్కర్ రెడ్డి, కిష్టయ్య, మనోహర్,అనిల్, బోయిని పవన్, ప్రశాంత్, శ్రీను, పార్టీ నాయకులు కార్యకర్తలు, పల్లా అభిమానులు, తదితరులు బారి ఎత్తున పాల్గొని పుట్టిన రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వలిగొండఎంపీడీవో గాజలంధర్ రెడ్డి

వలిగొండ జులై 11 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల ఎంపీడీవో గా పనిచేసిన జితేందర్ రెడ్డి నల్లగొండకు బదిలీ కావడం జరిగింది నూతన ఎంపీడీవో గా.జనగామ జిల్లా కు. చెందిన జలంధర్ రెడ్డి వలిగొండకు రావడం జరిగింది.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 11:



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహమునందు శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ

# సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్

ప్రజా గొంతుక జూలై 11 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



మర్రిచెట్టుతండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ వారు మాట్లాడుతూ గ్రామంలో ఫిల్టర్ వాటర్ తాగుటకు దేవరకొండ దూర ప్రాంతం నుంచి ఆటోలో తీసుకొచ్చి గ్రామంలో సప్లై చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది కావున మన మర్రిచెట్టు గ్రామంలోనే సీతారాం అనే యువకుడు వినూత్నంగా ఆలోచన చేసి గ్రామంలోనే వాటర్ ప్లాంట్ ను పెట్టడం చాలా అభినందనీయం అని తద్వారా గ్రామంలో అందరికీ మంచినీటి సమస్య తీరుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ సక్య నాయక్, గ్రామస్తులు హన్మంతు జాను నాయక్, రాజు, జగన్, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సీతారాం,తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# మల్దకల్ మండలం కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ లోకి భారీగా చేరికలు...

పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన బాసు హనుమంతు నాయుడు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 11 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం లో మల్దకల్ మండల వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు.వారికి బాసు హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.

## మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల జండా దిమ్మల

# ముసుగు తీయని అధికారులు.





మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ గ్రామంలో ఎలక్షన్ కోడ్ అయిపోయిన తర్వాత జెండా దిమ్మల ముసుగు తీయని అధికారుల నిర్లక్ష్యం ఎన్నికలు అయిపోయిన నెలలు గడుస్తున్న తెలుగుదేశం పార్టీ దిమ్మపై ముసుకు తొలగించకపోవడం ఎంపీడీవో మున్నయ్య నిర్లక్ష్యం నిదర్శనమని టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.



## నూతన గ్రామ పంచాయతీ

# భవనం ప్రారంభోత్సవం.

ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 11 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అలాగే పెండింగ్ లో ఉన్న తాజా మాజీ సర్పంచుల నిధులను విడుదల, మరియు ఇందిరమ్మ ఇండ్ల స్థలం 60 గజాల నుండి 120 గజాలకు పెంచాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేసే విధంగా ప్రభుత్వం చూడాలని, గ్రామాలలో సర్పంచులు లేక అభివృద్ధి కుంటుపడుతున్నందున తొందరగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్,గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొల్లా భారతి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ తాజా మాజీ వార్డ్ మెంబర్లు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి సీనియర్ నాయకులు

## చెరుకుపల్లి చంద్రారెడ్డి 34వ వర్ధంతి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా అయోధ్య నగర్ బస్తీ వాసులతో బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి చంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.ఈ కార్యక్రమం లో డా.ఎస్.మల్లారెడ్డి, శేఖర్ యాదవ్, ఎం. ఎస్.వాసు, డివిజన్ అధ్యక్షులు రాజు, కట్ట కుమార్, రాజేష్, కేశవ్ యాదవ్, సంజీవ్ రెడ్డి, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, చిత్తారి, ప్రభాకర్ రెడ్డి, చక్రి, యేసు, సిద్ధిరామ్ రెడ్డి, సురేష్ రెడ్డి, జాకీ, అంజయ్య, వీరేశం, సింహాద్రి, వనజ, లక్ష్మి, కృష్ణ రెడ్డి, రమేష్, కోటేశ్వర్ రావు, వెంకటేష్, శ్రీను ముదిరాజ్, నందు గౌడ్, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, సుధీర్ రెడ్డి, నాగదీప్ గౌడ్, సురేష్, అర్జున్ ముదిరాజ్, ప్రసాద్ శర్మ, పాపయ్య, మహేష్, వర్మ, శ్రవణ్, ఈశ్వర్, శ్యామ్, శివ, హేమంత్, వరుణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీపుత్రికకుఆర్థిక సహాయం అందజేసిన చల్లా లక్ష్మీకాంత్

ప్రజా గొంతుక న్యూస్, (జులై 11)సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రము లోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గుమస్తాగా పనిచేసిన జనార్ధన చారి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుమార్తె కన్నోజు సిరి చందన ప్రతిభా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. చదువుకు భారం కావడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ను సంప్రదించడముతో శుక్రవారం ఆయన కార్యాలయంలో రూ.5000/-ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని తెలుపుతూ, ఉన్నత చదువు లు చదివి వృద్ధి లోకి వచ్చిన తరువాత, తమ బాధ్యత గా కష్టం లో ఉన్న పేద వారికీ తమ వంతు సాయం చేయాలని కోరారు.

# మున్సిపల్కమిషనర్ ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రైడే కార్యక్రమములో భాగముగా మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమము మధిర మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ఆధ్వర్యంలో పలు వార్డులలో ఫ్రైడే- డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోవు వర్ష కాలంలో డెంగ్యూ మలేరియా మరియు టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వాడకంలో లేని కులర్లు, తొట్టిలు మరియు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు 12వ వార్డు లో తడి - పొడి చెత్తను వేరు చేయుట గురించి మహిళలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ వార్డు ఆఫీసర్ లు మెప్మా ఆర్పీ లు మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

4

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం 12 జూలై 2025

# మైనార్టీల భూమిపై న్యాయం చేయాలని ఆర్డీఓకు వినతి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మైనార్టీలకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన 5 గుంటల భూమిని మైనార్టీలకు ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో మండల పరిధిలోనినే ర్మట గ్రామానికి చెందిన మైనార్టీలతో కలిసి గ్రామస్తులు చండూరు ఆర్డీవో శ్రీదేవికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 60,70 సంవత్సరాల నుండి మైనార్టీల పేరుమీద ఐదు గుంటల భూమి అప్పటి ప్రభుత్వం ఇచ్చిందని, కానీ కొంతమంది ఆ భూమికి వారికి రాకుండా రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మైనార్టీలకు ఆశురా?న్ గ్రామకంఠం పేరుమీద ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడ ముస్లింలు, హిందువులు కలిసి మొహర్రం పండుగ చేసుకుంటున్నారని, కొంతమంది ఓర్వలేక ఈ భూమిపై రాజకీయాలు చేయడం సరైనది కాదు అని ఆయన అన్నారు. అనంతరం ఈ విషయంపై ఆర్డిఓ గారు స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి న్యాయం చేయడం పట్ల గ్రామస్తులు, మైనార్టీలు సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, బురుకల కృష్ణయ్య,ఎస్.కె. హుస్సేన్, జహంగీర్, బొమ్మరగోని ని నరసింహ, ఈ రటి వెంకటయ్య, బండమీది లక్ష్మయ్య, బొమ్మర గొని నాగరాజు, బల్లెం స్వామి, కల్వరి సైదులు, నారపాక అనిల్, నారపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల శకం ప్రారంభమైంది

42 శాతం రిజర్వేషన్ కోసం ఐక్యంగా పోరాటం చేయాలి : ధూళిపాళ ధనుంజయ నాయుడు

శంషాబాద్, జూలై 11 (ప్రజా గొంతుక):



తెలంగాణలో బీసీలకు అనుకూల వాతావరణం ఏర్పడిందని, ఇది బీసీల శకం అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పేర్కొన్నారు. శు క్రవారం శంషాబాద్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు.ఇటీవల బీసీల ఉద్యమాలు రాష్ట్రవ్యాప్తంగా ఊపందుకున్నాయని, బీసీ కులగణన, ఎమ్మెల్సీ నియామకాలలో ప్రాధాన్యం, 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపడమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు, ఎంపీలు, మంత్రులు ఈ బిల్లుకు కేంద్రంలో మద్దతు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఉద్యమానికి సిద్ధం కావాలిహైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన నేపథ్యంలో బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు జరిపే యత్నం చేస్తే బీసీ సంఘాలు ఐక్యంగా పోరాటానికి దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు.సమావేశంలో పాల్గొన్నవారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కేతరాజు నరసింహ అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య కార్యనివేదికను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జే ఆనంద్ గౌడ్, రాములు గౌడ్, జిల్లా కోశాధికారి పొన్నాడి శ్రీనివాస్, కుంచాల సౌజన్య, మారే బోయిన నరేందర్, సదానంద గౌడ్, పడమటి వెంకటయ్య, దేరంగుల శంకర్, రాపోలు రమేష్, బండారి రేణుక, కొండే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అర్హులకోసమాఅనర్హుల కోసమా?

ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి? ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాల్సిందే మంద సైదులు సిపిఎం మధిర మండల కార్యదర్శి స్థానిక మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట అర్హులమైన తమకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనిఅనర్హులను అర్హులుగా ఎంపిక చేసే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలనిఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన వారిపై ఇల్లు ఆశ చూపి అప్పుగా డబ్బులు తీసుకున్న అధికార పార్టీ నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాధితులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.ఈ ఆందోళనను ఉద్దేశించి సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మంద సైదులు మాట్లాడుతూ కనీసం ఇల్లు సెంటు భూమిలేని పేదలు ఒంటరి మహిళలు వికలాంగులు రేకుల షెడ్ లో ఉండే పేదలు మొదటి దఫాలో ఇల్లు కేటాయిస్తామని అధికార పార్టీ నాయకులు చేసిన వాగ్దానం ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దొంగలు తొక్కి సాధారణ ప్రజలకు మొండి చేయి చూపించారు. గ్రామాలలో ప్రకటించిన లిస్టులను గమనించి లబ్ధిదారులు తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు తమ పార్టీలోకి వస్తే ఇల్లు ఇస్తామని డబ్బులు ఇస్తే ఇల్లు ఇస్తామని అప్పుగా డబ్బులు ఇస్తే ఇల్లు ఇస్తామని లేదంటే ఆశ చూపి ఇల్లు కేటాయించటం చాలా దురదృష్టకరమైన విషయం. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అధికారులు అర్హులను అనర్హులుగా అనర్హులను అర్హులుగా తారుమారు చేస్తున్నారని ఇంత జరుగుతున్నా మధిర మండలంలో పేదల పక్షాన కమ్యూనిస్టులు తప్ప మాట్లాడే వారి కరువయ్యారని అన్నారు.ప్రజా పాలన పేరుతో పాలన సాగిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇందిరమ్మ అవినీతి కమిటీల పర్యవేక్షణతో ప్రజాపాలన కాస్త అవినీతి పాలనగా రూపాంతరం చెందుతుందని వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మండల నాయకులు ఓట్ల శంకర్రావు గౌరరాజు ధనలక్ష్మి బాజినేని వెంకట నరసయ్య వాడిత్య లాలు అంగడాల అమరయ్య నాయుడు శ్రీరాములు మిరియాల నాగేశ్వరరావు వడ్డాణపు మధు ఎలిజాల గోపి నాథ్ వజ్రమ్మ మదర్ బి ధనలక్ష్మి మరియు ఇతరులు పాల్గొన్నారు.



# గురు పౌర్ణమి వేడుకలు హెచ్ఎం రామలింగారెడ్డిని శిష్యురాలు ఘనంగా సన్మానించింది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

గురు పౌర్ణమి సందర్భంగా వాజ్పేయి నగర్ ప్రాథమిక పాఠశాలలో గురుపూజోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డిని, ఆయనకు విద్యార్థినిగా ఉన్న వి.మంగ ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఆమె వాజ్పేయి నగర్ లో ఏఎన్ఎగా విధులు నిర్వహిస్తున్న ఆమె, గౌరవప్రదంగా గురువుని సన్మానించటం విశేషం.ఈ సందర్భంగా వి.మంగ మాట్లాడుతూ, "రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలంలోని రంగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నేను ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకు చదువుకున్నాను. అప్పట్లో మా పాఠశాలలో రామలింగారెడ్డి ఉపాధ్యాయులుగా పనిచేసే వారు. వారి నేర్పు, ప్రోత్సాహం వల్లే నేడు నేను వాజ్పేయి నగర్‌లో ఏఎన్ఎగా సేవలందిస్తున్నాను. గురువుల భాగస్వామ్యం లేకుండా శిష్యులు ఎదగలేరు. వారి పాత్రను ఎన్నటికీ మర్చిపోలేను," అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా వాజ్పేయి నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి విద్యార్థుల ఆశయాల సాధనకు తనదైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సరిత, ఝాన్సీ,స్వరూప,జ్యోతి,యాకలక్ష్మి, విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండలానికి డిగ్రీ కాలేజీ ఏది.ముసలి సతీష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ శంకుస్థాపన చేసి ఆరు సంవత్సరాలు అవుతుంది భవనం నిర్మించడాని కి విద్యా ప్రారంభం కు ఎన్ని సంవత్సరాలు పడుతుంది.ఏజెన్సీ విద్యారంగ ఇబ్బందులు కలెక్టర్కు విన్నవించిన పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్.భద్రాచలం నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అందులో చర్ల మండలం భద్రాచలం నియోజకవర్గానికి సెంటర్ పాయింట్ గా ఉంటుంది అలాంటి చర్ల మండలానికి ఎన్నో ఏళ్లు పోరాడితే కానీ 2019లో డిగ్రీ కాలేజీ శంకుస్థాపన జరిగింది. కానీ ఇప్పటివరకు దానికి నిధులు సాంక్షన్ చేయలేదు బిల్డింగును కట్టలేదు క్లాసులు ప్రారంభించలేదు పేరుకు మాత్రం ఏజెన్సీలో విద్యారంగా అభివృద్ధి అని పెద్దపెద్ద ప్రకటనలు చేసిన పాలకులు ఏజెన్సీనీ విస్మరించాలన్న విషయం కండ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది అని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ అన్నారు.చర్ల మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కి డిగ్రీ కాలేజ్ బిల్డింగ్ పై వినతిపత్రం సమర్పించడం జరిగింది.ముసలి సతీష్ విషయం తెలియజేస్తూ చర్ల మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని ఈ ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యాలు ఎక్కువగా ఉండవని కాబట్టి ఇంటర్మీడియట్ తోటి పదవ తరగతితోనే విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపివేస్తున్నారని చర్లలో డిగ్రీ కాలేజీ నడిపిస్తే విద్యార్థులు చదువులు చదువుకోడానికి ఆస్కారం ఉంటుందని వారు అన్నారు కోట్ల రూపాయలు పేపర్ ప్రకటనలకు విడుదల చేసిన ఆచరణలో శూన్యమేనని ఆయన తెలియజేశారు. గ్రామ స్థలం చూపించిన ప్రభుత్వం నిదులు సాంక్షన్ చేసిన కట్టడానికి ఎందుకు వెనకాడుతున్నారు. అధికారులు పాలకులే చెప్పాలని వారి ప్రశ్నించారు. మీరైనా ఈ జిల్లా ప్రథమ పౌరుడు గా చొరవచూపి రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరుల భవిష్యత్తు కోసం ఇక్కడ సాంక్షన్ అయిన డిగ్రీ కాలేజ్ ని తక్షణమే పునర్నిర్మాణం చేపట్టి లెక్చరర్ పోస్టులు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని ఏజెన్సీలో ఉన్న విద్యార్థులకు పైవిద్య అభ్యసించే విధంగా చూస్తారని పివైఎల్ గా కోరుతున్నాం. అనంతరం కలెక్టర్ స్పందించి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడం కోసం ప్రయత్నం చేస్తా అని హామీ ఇచ్చారు.



# నల్లబెల్లి మండలం

నారక్కపేట గ్రామం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలిస్తున్న అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి

నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామం లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలిస్తున్న నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ హౌసింగ్ ఏఈ శృతి గ్రామపంచాయతీ కార్యదర్శి అజ్మీర బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదూరి రాయసబ్ పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు/ పౌరురాలుఓటరుగానమోదు చేసుకోవాలి

తహసీల్దార్ ఆర్. రాంబాబు ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర నియోజకవర్గ స్థాయిలో ఐదు మండలాలకు బిఎల్వో ల శిక్షణలో భాగంగా చివరి రోజు మధిర మండలం లోని బి ఎల్ ఓ లకు స్థానిక టి.వి.ఎం పాఠశాలలో నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం అండ్ కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణా కార్యక్రమం తహసీల్దార్ అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో గౌరవ తహసీల్దార్ రాంబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు/ పౌరురాలు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరియు బి ఎల్ ఓ లు అందరూ వారి బాధ్యతలు మరియు విధులు గురించి పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. ప్రతి బి ఎల్ ఓ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి సలహాలు సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాలోని చనిపోయిన షిఫ్ట్ అయినా మరియు డూప్లికేట్ (డబుల్) ఓటర్లను ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లతో (బి ఎల్ ఎ )లతో చర్చించి ఓటరు జాబితాలో కావలసిన సవరణలు గుర్తించాలన్నారు. తరువాత గౌరవ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ డేవిడ్ కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి బి ఎల్ ఓ ఫారం 6 6ఏ 7 8 ల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని క్షేత్ర పరిశీలనలు చేయాలని బి ఎల్ ఎ లను సమన్వయం చేసుకోవాలని పోలింగ్ బూత్ ఏరియా మ్యాప్ (నజరీ నక్షా)ను రూపొందించుకోవాలని తెలిపారు. మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ఎస్ ఐ ఆర్) లో బి ఎల్ ఓ విధుల గురించి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఏ ఎల్ ఎం టి లు జె. విశ్వనాథం, ఎండి జమీర్ ఎండి రఫీ లు బి ఎల్ ఓ ల బాధ్యతలు, విధులు, సాధారణ సూచనలు ,ఫారం 6 6ఏ 7 8 బి ఎల్ ఓ రిజిస్టర్, ఫారం 9 10 11 11ఏ 11బి ల గురించి ఇంటింటి సర్వే బూత్ స్థాయి వాలంటీర్లు (బి ఎల్ వి) ల గురించి, బూత్ స్థాయి అవగాహన బృందము( బ్యాగ్)ల గురించి బూత్ లెవెల్ ఏజెంట్ (బి ఎల్ ఏ) ల గురించి బి ఎల్ ఓ యాప్ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ సి విజిల్ యాప్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ల గురించి పూర్తిగా క్షుణ్ణంగా పీ పీ టీల ద్వారా విశ్లేషణతో బి ఎల్ ఓ లకు అవగాహన కల్పించడం జరిగింది. శిక్షణలో చివరగా బి ఎల్ ఓ లందరికీ ఆన్లైన్ ద్వారా ఎగ్జామ్ ను నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బి ఎల్ ఓ లకు ఇస్తున్న శిక్షణ నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం అండ్ కెపాసిటీ బిల్డింగ్ మధిర నియోజకవర్గ స్థాయిలో ఐదు మండలాల్లో నేటితో ముగిసినది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆపరేటర్ ఎండి రఫీ గౌరవ ఆర్ ఐ భాను ప్రసాద్ ఏ ఎస్ ఓ సాయి ఆఫీస్ సిబ్బంది మండలంలోని బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై హర్షం వ్యక్తం చేసిన టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :



– తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ ఘనంగా అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లను అమలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం సామాజిక న్యాయానికి బలమిస్తున్నదని అన్నారు.క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం 2018 నాటి చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేయడం సంతోషకరమైన విషయం అని వ్యాఖ్యానించారు. "ఈ ప్రకటన సామాజిక విప్లవానికి నాంది," అని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ పేర్కొన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ప్రజల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారి అమలు చేయడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ నిర్ణయం సాధనలో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, శాసన సభ్యులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సామాజిక న్యాయపూరిత నిర్ణయాల అమలుకు ప్రజలు, ముఖ్యంగా బీసీ వర్గం, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలంటూ టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ పిలుపునిచ్చారు.

# వెలుగిచూసిన కళ్లు....వెలిగిన ఆశలు

**కల్వకుర్తిలో ఏడురోజుల పాటు ఉచిత కంటి వైద్య శిబిరం 6000 మందికి పరీక్షలు %-% 110 మందికి విజయవంతమైన శస్త్రచికిత్సలు**

**కంటి క్షేత్ర సేవలో ముందున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి, జూలై 11 (ప్రజా గొంతుక):**



"కళ్లు బాగా కనిపించడం కన్నా గొప్ప దైవానుగ్రహం లేదని" అంటారు. అలాంటి కంటి చూపు కోల్పోతూ అంధకారంలో ఉన్న వారికి వెలుగును చూపించేందుకు కల్వకుర్తిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆశాజనక ఫలితాల దిశగా సాగింది.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చెన్నైకి చెందిన శంకర నేత్రాలయ వైద్య బృందం కల్వకుర్తిలోని %జఖ=% ఫంక్షన్ హాల్లో ఏడురోజుల పాటు కంటి వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరానికి కల్వకుర్తి నియోజకవర్గం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.విశేష స్పందనఈ ఏడురోజుల్లో మొత్తం 6000 మందికి పైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 4500 మందికి కంటి పరీక్షలు నిర్వహించారనీ, 2800 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారని నిర్వాహకులు తెలిపారు.కంటి శుక్లాలు (కాటరాక్ట్) ఉన్న 170 మంది పేషెంట్లను ఎంపిక చేసి, వీరిలో ఇప్పటివరకు 110 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు చేసినట్టు పేర్కొన్నారు. మిగతా పేషెంట్లకు సోమవారం వరకు ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగనుంది.ఒక్కరోజే 1200 మంది హాజరుశిబిరంలోని చివరి రోజైన శుక్రవారం ఒక్కరోజే 1200 మంది కంటి పరీక్షల కోసం హాజరయ్యారు. వీరిలో 800 మందికి కంటి పరీక్షలు పూర్తయ్యాయి. అలాగే 550 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఇది కర్తవ్యమే కాకుండా నా సామాజిక బాధ్యత %-% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికీ వెలుగుచూడలేనని భయపడుతున్న ప్రజలకు తిరిగి చూపును అందించాలన్న సంకల్పంతోనే ఈ శిబిరాన్ని నిర్వహించాం. మనలో ఉన్న సంపద అంతా మనకే కాకుండా సమాజానికి ఉపయోగపడాలి. సేవ అంటే హృదయాన్ని చూపించడమే. దాన్ని మేము పాటిస్తున్నాం.కంటి చూపును కోల్పోయిన వారు తిరిగి వెలుగులోకి రావడం చూస్తే గర్వంగా ఉంది. ఈ శిబిరం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగింది. ఇదే మా విజయానికి నిదర్శనం. ప్రజలు నమ్మకంతో వచ్చారు%లొ% మెరుగైన సేవలందించాలన్న తపనతో మేం పనిచేశాం."పేషెంట్లు ఆశ్చర్యంతో.. ఆనందంతో శస్త్రచికిత్స చేసిన 60 ఏళ్ల వయసున్న గోపాల్ అనే వృద్ధుడు మాట్లాడుతూ...ఒక్క కంట్లో పూర్తిగా చూపు పోయింది. బిడ్డలు కూడా బాధపడ్డారు. ఇప్పుడు ఆపరేషన్ తర్వాత స్పష్టంగా కనిపిస్తోంది. మా జీవితాన్ని మార్చినట్టు ఉంది. సుంకిరెడ్డి గారికి కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు రావట్లేదు.డాక్టర్లు మనసారా సేవలో శంకర నేత్రాలయ వైద్య బృందానికి చెందిన సీనియర్ కంటి నిపుణుడు మాట్లాడుతూ.. "ఇన్ని రోజులు ఇక్కడ పని చేసినా అలసట అనిపించలేదు. ఎందుకంటే ప్రతి పేషెంట్ కొత్త వెలుగు చూస్తున్నాడు. అందుకే ఈ సేవ చాలా విలువైనదిగా భావిస్తున్నాం."సేవలో ముందుండే నేతకల్వకుర్తి నియోజకవర్గంలోనే కాక, రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో ముందుండే నేతగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గుర్తింపు పొందుతున్నారు. విద్య, ఆరోగ్యం, యువత శ్రేయస్సు కోసం అనేక సేవా కార్యక్రమాలను ఐక్యత ఫౌండేషన్ ద్వారా కొనసాగిస్తున్నారు.సేవలో సహకరించినవారు.ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శేఖర్, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు విశేషంగా కృషి చేశారు.

# తిమ్మాపూర్ గ్రామ మార్కండేయ భజన మండలి ప్రత్యేకత

100 వారాల భజన పూర్తిచేసిన సందర్భంగా సన్మాణించిన రామకోటి రామరాజు
ప్రజా గొంతుక జగదేవపూర్



భక్తిశ్రద్దలతో భగవంతుణ్ణి కీర్తించేందుకు, స్మరించేందుకు ఏర్పాటు చేసుకున్నదే భజన కార్యక్రమం.ఈ భజన 100 వారాల పాటు 20మంది భక్తులు జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో క్రమం తప్పకుండ నిర్వహించడం అభినందనీయం అని భక్త బృందాన్ని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు 20 భక్తులకు శుక్రవారం దేవాలయంలో సీతారాముల ఫొటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భగవంతునికి సేవకు మించిన సంపద ప్రపంచంలో మరొకటి లేదన్నారు. భక్తిశ్రద్దలతో 100 వారాలు భజన చేయడం అభినందనీయం అన్నారు. సన్మాన గ్రహీతలు అర్చకులు నక్క ప్రదీప్ శాస్త్రి, హనుమండ్ల కనకయ్య, తలకొక్కుల సత్యనారాయణ, కొంతం లక్ష్మణ్, దేవసాని ప్రభాకర్, వీరబత్తిని ఉప్పలయ్య, వేముల ఐలయ్య, దేవసాని నరేందర్, వడ్లకొండ కిష్టయ్య, తలకొక్కుల వెంకటేశం, కమ్మరి వెంకటేశం, నాయిని మహేందర్, తలకొక్కుల శ్రీశైలం, వీరబత్తిని మల్లేశం, దండు కొండయ్య, అల్లం ఆంజనేయులు, వీరబత్తిని చక్రపాణి, వీరబత్తిని కుమార్, దండు కొండయ్య, మెండే నర్సయ్య, దండు యాదగిరి లను సన్మానించారు.

# వికలాంగులకు అన్ని విధాల ఆదుకోండి అని ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య కు వినతి పత్రం లిఇవ్వడం జరిగినది

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి, ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మినిస్టర్స్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగ కలవడం జరిగింది. యాదాద్రి దేవాలయ ట్రస్ట్ బోర్డులో వికలాంగులకు అవకాశం కల్పించాలని,స్థానిక సంస్థల్లో రాజకీయంగ వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి, అని యాదాద్రి దేవాలయం వద్ద ఉన్న షాప్ లలో వికలాంగులకు కొన్ని షాప్ లు కెటాయించాలని, వారికి విన్న వించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి తప్పకుండ చేయిస్తానని మాట ఇచ్చారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, వికలాంగుల సీనియర్ నాయకుడు నరేష్, రాష్ట్ర కార్యదర్శి మెరుగు శివ క్రిష్ణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు,నాయకురాలు కళాజ్యోతి, యశోద, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి మీడియా ప్రతినిధి బొడ్డు వెంకన్న,చంద్రప్ప,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 12 జూలై 2025

# కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక /మల్యాల




మల్యాల బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మల్యాల మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో కేంద్ర మంత్రి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం తర్వాత బ్లాక్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణి చేశారు,బీజేపీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు, అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు, అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రివర్యులుగా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు, కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు, రాబోవు రోజుల్లో బండి సంజయ్ ఆ అమ్మవారి ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. బొట్ల ప్రసాద్. కిల్లేటి రమేష్. ముదుగంటి రాజు. కుడుదల రాజయ్య. పిల్లి రాజశేఖర్. కోలరాజు. లక్ష్మారెడ్డి. మైపాల్. కొక్కెర మల్లేశం యాదవ్. పొన్నం సాయి కుమార్. కటకం హర్షవర్ధన్. ముత్యాల మధు. నక్క ఆనందం. కొను శ్రీనివాస్. హరీష్. పొనగంటి గౌతం. పోరెడ్డి రంజిత్. కోటి మధు. సంకుర్తి తిరుపతి. గుగ్గిళ్ళ గంగారం. బండారి రాజు. చిర్ర రాజశేఖర్. ఇంద్రపాల రాజశేఖర్. వంశీ. పంబాల గంగాధర్. సొనాకుల శ్రీనివాస్. నక్క ఆనందం. గడ్డం నడిపి మల్లేశం. గడ్డం చిన్న మల్లేశం. గడ్డం నాగరాజ్. భరత్. మామిడి నాగరాజు. నల్ల జీవన్. నవీన్. మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రకులాల దిశగా చట్టసభలు..! బీసీలకుమాత్రంగ్రామపంచాయితీలు?

బీసీ నాయకత్వాన్ని చట్టసభలకు దూరంగా పెట్టే కుట్ర.. కాంగ్రెస్ తెచ్చిన కొత్త రిజర్వేషన్లపై బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ ఫైర్ హైదరాబాద్, జూలై 11(ప్రజా గొంతుక:




"బీసీలను చట్టాల దిశగా నడిపించాల్సిన బదులు... చట్టాల నుంచి కట్టేసే ప్రయత్నం చేస్తే మేం చూస్తూ ఊరుకోమా!" అంటూ బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన కొత్త రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆయన మీడియా సమావేశం నిర్వహించి, బీసీలతో జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి తెలియజేశారు.చట్టాలు చేయలేని రిజర్వేషన్లతో బీసీలకు ఏ ప్రయోజనం..?"వీరు తెచ్చిన రిజర్వేషన్లు బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్‌కి రాని రిజర్వేషన్లు. అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం చేస్తామన్న వాళ్లు చివరికి స్థానిక సంస్థలకే పరిమితం చేస్తారా? ప్రజాప్రతినిధిగా కాకుండా అధికారుల గుప్పిట్లో ఉండే పదవులే ఇవన్నీ. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీలు... ఇవన్నీ కలెక్టర్లు తొలగించగలిగే పదవులు. అలాంటి వాటి ద్వారా బీసీలకు న్యాయం జరిగిందని ఎలా చెబుతారు?" అంటూ ఆయన ప్రశ్నించారు.అంతర్గత ఒప్పందాలతో బీసీలను దగా చేసిన కాంగ్రెస్, బీజేపీలు – బీఎస్పీ ఆరోపణ"కాంగ్రెస్, బీజేపీలు ఒకదాని తర్వాత ఒకటి బీసీలను మోసం చేస్తున్నాయి. అవతల బీఆర్ఎస్ కూడా వాళ్లతో ఒప్పందం పెట్టుకుని బీసీలను వెనక్కి నెట్టే పని చేస్తోంది. మేం మాట్లాడితే నోరెత్తని నాయకులు ఎందుకింత నిశ్శబ్దంగా ఉన్నారు?" అని దొడ్డి శ్రీనివాస్ నిలదీశారు.అగ్రకులాల రాజకీయ హోదా కోసం... బీసీలకు 'బూచీ'గా రిజర్వేషన్లు?"కాంగ్రెస్ తెచ్చిన ఈ రిజర్వేషన్లు అసలు బీసీలకు లాభం కాదని, రాజకీయ ప్రాతినిధ్యానికి అడ్డు అని మేం చాలా కాలంగా చెబుతున్నాం. బీసీలకు ఉన్న రాజకీయ అవకాశాల్ని కట్ చేస్తూ, స్థానిక స్థాయిలో ఇరుక్కుపోయేలా చేసే కుట్ర ఇది. ఈ రిజర్వేషన్లు బూచీలా చూపించి బీసీలపై మాయ చేస్తోంది" అని ఆయన మండిపడ్డారు.బీసీలు జాగృతమవ్వాలి – బీఎస్పీతో శక్తికేసవాలి"ఇప్పటికైనా బీసీ సోదరులు మేలుకోవాలి. కాంగ్రెస్, బీజేపీ లాంటి అగ్రకుల పార్టీల మోసాలను తిప్పికొట్టాలి. బీసీల వంతు మాటను పార్లమెంట్‌లో, అసెంబ్లీలో వినిపించాలంటే బీఎస్పీనే ప్రత్యామ్నాయం. మనం మనమే సిద్ధం అవ్వాలి, మన కౌశల్యం చూపించాలి. లేదంటే మన భవిష్యత్తు మళ్ళీ అగ్రకులాల నిర్ణయాలకే ఆగిపోతుంది" అని ఆయన హితవు పలికారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జూలై/ 11




భారతదేశంలో 12 లక్షల మంది ఇంతవరకు ప్రపంచాన్ని చూడ లేదని, వారందరూ కూడా దీనస్థితిలో ఒక నేత్రదాత కోసం ఎదురుచూస్తున్నారని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆవేదన వెలిబుచ్చారు. ప్రతిమనిషి చనిపోయిన తర్వాత వారి దేహాన్ని కాల్చడం ద్వారా బూడిద పాలు చేయడం, పాతి పెట్టడం ద్వారా మట్టిపాలు చేయడం జరుగుతుందని, అలా కాకుండా ప్రతి వ్యక్తి చనిపోయిన తర్వాత వారి నేత్రాలను దానం చేయడం ద్వారా మరొక ఇద్దరికీ, మరొక జీవిత కాలం పాటు దానం చేసిన వారికి అమర్చిన నేత్రాల ద్వారా ఇంకో జీవితకాలం ప్రపంచాన్ని చూసే అవకాశం దక్కుతుందని తెలిపారు. శుక్రవారం నాడు లయన్స్ క్లబ్ బేరా మానుకోట ఆధ్వర్యంలో శ్రీ సత్య లైన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేసముద్రం మండల కేంద్రం లోని ఉప్పరపల్లి రోడ్డు నందు గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (%ఔ=ా% )లోఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కంటి పరిరక్షణ కోసం మనం నిత్యం అందుబాటులో ఉండే ఆకుకూరలు, క్యారెట్, ములక్కాయల ఆకులతో తయారు చేసిన పొడితో ఆరోగ్యంగా ఉండటం సాధ్యమని, కంటి సంరక్షణ కోసం 20 20బి20 ఫార్ములా అత్యంత విలువైన ఫార్ములా అని, ఈ నిబంధన ప్రకారం 20 నిమిషాలు డిజిటల్(సెల్ఫోన్, టీవీ, కంప్యూటర్) పరికరాలు ఉపయోగించిన తర్వాత 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువు లేదా ప్రకృతిని 20 సెకండ్ల పాటు చూస్తే కండ్లు పూర్తిస్థాయిలో రిలాక్స్ అవుతాయ నీ, ఈ సరళమైన పద్ధతిలో మనం కండ్లు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు నని, ఏ విటమిన్ అధికంగా కల క్యారెట్, బొప్పాయి, మునగాకు పొడి, కరివేపాకు, కొత్తిమీర, పాలకూర తోటకూర లాంటి అతి తక్కువ ధరలో దొరికే ఆకుకూరలను ఉపయోగించడం వల్ల కంటి జబ్బులు రాకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ అశోక్ వివరించారు. ఈ సందర్భంగా సత్య లైన్స్ కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ ధారావత్ రె ద్య నాయక్ ఆధ్వర్యంలో సుమారు 800 మంది విద్యార్థులను పూర్తిస్థాయిలో కంటి పరీక్షలు జరిపి వారికి ఉచిత మందులను అందజేయడంతో పాటు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు అఖిల్, గణేష్, సుమన్,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పరికిపండ్ల సహజ లతోపాటు గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత, ఉపాధ్యాయ సిబ్బంది ఇందిరా, సరిత, రాజేశ్వరి, లలిత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీసీ రిజర్వేషన్లు 42 సాధించే వరకుపోరాడుతూనే ఉంటాం

ప్రజాగొంతుక /హైదరాబాద్( జూలై 11




వెనుకబడిన కులాల సంక్షేమం, అభ్యున్నతికి 42% రిజర్వేషన్స్ సాధించే వరకు తమ పార్టీ పోరాడుతూనే ఉంటుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.బీసీలతో పాటు బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాలు,మహిళల సాధికారత కోసం బీఆర్ఎస్ ఆలోచిస్తుందని, ఎల్లవేళలా వారి పక్షాన నిలబడుతున్నదన్నారు.చట్టసభలలో మహిళలు,బీసీలకు 33% చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి పంపారని ఎంపీ రవిచంద్ర వివరించారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శుక్రవారం ఆయన శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఆర్డినెన్స్ పేరుతో బీసీ రిజర్వేషన్లు అమలు చేసేదే ఉంటే,అది అంత చులకైనదే అయితే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇప్పటికే చేసుండే వారేనన్నారు.ఆ ముఖ్యమంత్రులకు అది తెలియదా? రేవంత్ రెడ్డికే తెలివుందా?అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.రిజర్వేషన్స్ పెంపుదల విషయంలో ఆర్డినెన్స్ వల్ల ఏ మాత్రం ప్రయోజనం లేదని,న్యాయస్థానాలు కొట్టివేస్తాయని రేవంత్ రెడ్డికే కాదు, అందరికీ తెలిసిందేనన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎవరో ఒకరితో కోర్టులో కేసు వేయించి ఆర్డినెన్స్ కొట్టుడుపోయేలా చేసి బీసీలను మభ్యపెట్టడానికే రేవంత్ రెడ్డి కుట్ర పన్నారని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో మోసపు మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.ఇప్పటికే రాష్ట్రపతి వద్ద బిల్లు ఉండగా,అదే అంశంలో తిరిగి ఆర్డినెన్స్ తీసుకువస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.ఇది బీసీలను మరోసారి మభ్యపెట్టడం,మోసం,దగా చేయడమే తప్ప మరొకటి కాదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.మంత్రిమండలిలో మున్నూరుకాపు,యాదవ, ముస్లిం, లంబాడీలకు స్థానం కల్పించకపోవడం,కార్పోరేషన్ల ఛైర్మన్ల నియమాకం జరపకుండా,నిధులివ్వకుండాపేద,బడుగు, బలహీన వర్గాలకు పాలకులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు. బీసీలకు మంచి జరగాలని,న్యాయం చేయాలనే ఆలోచన, చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకుపోవాలని ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.బీసీలకు రాజకీయ, విద్యా,ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ కల్పించే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశానుసారం రాజ్యసభలో తాము సంపూర్ణ మద్దతునిస్తామన్నారు.రిజర్వేషన్ల పెంపుదలకు చట్టబద్ధత లభించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, అందుకోసం బీసీలందరిని ఏకతాటిపైకి తెచ్చి బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తూనే ఉంటుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# నిరుద్యోగ యువతకు త్రినేత్ర ఫౌండేషన్‌ఫౌండర్‌పరమేశ్వరిశుభవార్త

శంషాబాద్‌లో జూలై 14న మెగా జాబ్ మేళా ు 2000కు పైగా ఉద్యోగాలు 50కు పైగా ప్రముఖ కంపెనీలు, పదవ తరగతి నుంచి పీజీ వరకు అర్హులు శంషాబాద్, జూలై 11(ప్రజా గొంతుక)

రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కోసం త్రినేత్ర ఫౌండేషన్ ఫౌండర్ మడపటి పరమేశ్వరి శుభవార్త అందించారు. శంషాబాద్‌లో ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు మల్లికా గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ పరమేశ్వరి, నరేందర్ ప్రకటించారు.ఒక్కరోజే 2000 ఉద్యోగాలు.. యువత సద్వినియోగం చేసుకోవాలిఈ మేళాలో 50కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ, ఫార్మా, నర్సింగ్ అర్హతలతో ఉన్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని,ఉపయోగించుకోవచ్చని చెప్పారు. యువత ప్రతిభను గుర్తించి వారికి తగిన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మాజి మంత్రి సబితా, కార్తిక్ రెడ్డి చేతుల మీదుగా జాబ్ మేళా ప్రారంభం,ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ప్రారంభించనున్నారని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేకుండా, నేరుగా జాబ్ మేళా ప్రాంగణానికి వచ్చి ఇంటర్వ్యూలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. వివరాలకు సంప్రదించండి: 97013 31425 / 63017 00977




# నూతన సంచార వైద్యశాల.అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సంచార వైద్యశాల నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పి రోహిత్ రాజ్,ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మారుమూల పూసుగుప్ప గ్రామంలో కోటిన్నర వ్యయంతో నిర్మించిన సంచార వైద్యశాల మరియు నూతన అంబులెన్స్ ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ ఎంకే సింగ్,ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మారుమూల ప్రాంతంలో ఇంత గొప్ప వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినందుకుగాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని, జిల్లా అధికారులను గ్రామస్తులు అభినందించారు.24 గం,,లు వైద్య సదుపాయాలు మరియు వైద్యాధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ రాజ్ వర్మ,తహసిల్దార్ శ్రీనివాసు,ఎంపీడీవో యాదయ్య,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## పల్లా ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండలాల తాజా మాజీ ఎం.పీ.పీ



మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై-11::జనగామ శాసన సభ్యులు డా,,పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి 60వ జన్మదినం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండలాల తాజా మాజీ "ఎం.పి.పి బద్దిపడగ కృష్ణ రెడ్డి".అదేవిధంగా వారి యోగ క్షేమాలు తెలుసుకుని మీరు ఎల్లప్పుడూ దేవ దేవతల ఆశీస్సులతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని, మీ కోసం మన జనగామ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు మళ్ళీ యధావిదంగా ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను తీర్చాలని కోరారు,అనంతరం ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండలాల ప్రజల తరఫున, పార్టీ శ్రేణుల తరుపున, పల్లా అభిమానుల తరుపున మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డును ఆత్రుతగా తవ్వారు.. అడ్డదిడ్డంగా వదిలేశారు..



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుముస్లిం ఐక్య సంఘం మధిర పట్టణ అధ్యక్షులు సయ్యద్ రఫీద్ అండర్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామంటూ బాగున్న రోడ్డును తవ్వేసి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముస్లిం ఐక్య సంఘ మధిర పట్టణ అధ్యక్షులు సయ్యద రసీద్ అన్నారు. మధిర పట్టణం 13వ వార్డులో అండర్ డ్రైనేజీ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ ఉన్న సీసీ రోడ్డును తవ్వేసి నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు.ఈసీసీ రహదారి పై రాత్రి పగళ్ళు తేడా లేకుండా ఈ ప్రాంత ప్రజలు వాహనదారులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు ఉన్న రోడ్లను తవ్వి ప్రజలకు రోడ్డు మార్గం లేకుండా చేయటం ఏమిటి అని ప్రశ్నించారు. ధ్వంసం చేసిన సీసీ రోడ్డును తక్షణమే జాప్యం చేయకుండా సత్వరమే రోడ్డు నిర్మాణాని చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

## పేద ప్రజలకు సీఎం రిలీఫ్ పండ్ పథకం అండగా నిలుస్తుంది.







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.మధిర అంబర్పేట అలినాగారం ఆత్కూరు చిలుకూరు దిడుగుపాడు ఖమ్మంపాడు కృష్ణాపురం మడుపల్లి మాటూరు పేట నాగవరప్పాడు, నిదానపురం రాయపట్నం రోపిమల సిద్ధినేనిగూడెం సిరిపురం వంగవీడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 12 75 500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లడి గోపాలరావు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ మువ్వా వెంకయ్య బాబు పట్టణ కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి ఎండి రహీం బొల్లెపోగు సత్యానందం ఆవుల శ్రీను దూదేకుల జానీ పుట్టా పుల్లారావు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.





## ఉచిత కంటి వైద్య శిబిరం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):ఆదివారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటలకు వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడనందు నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిభీరాన్ని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాట్లు పనులను పర్యవేక్షించడంజరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, నీలాకంట రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ రాపోలు గిరి,మాజీ సర్పంచ్ కంచుకంట్ల సంపత్,చిట్యాల రంగారెడ్డి,మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్,మాజీ ఎంపీటీసీ అందుగుల ముత్యాలు,మండల నాయకులు మాతంగి నవీన్, నందికొండ లింగారెడ్డి, చాపల రవి,కురంపల్లి నరసింహ, గ్యార వెంకటేష్, అందుగుల అంజయ్య,కొట్టాల వెంకటేష్, తదితరులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.శేఖర్ రెడ్డి..



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం యూటీఆఫ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రస్తుత పాలకులు ఎన్నికలకు ముందు ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇచ్చిన అనేక వాగ్దానాలను అమలు చేయడంలో తాచారాన్ని వీడి వెంటనే ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన 5 డిఏ లను విడుదలచేసి పిఆర్సి ని అమలు చేయాలని, ప్రమోషన్లు -బదిలీలను ఈ నెలలో పూర్తిచేయాలని,ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలానికి వేతనం చెల్లించాలని, గురుకుల పాఠశాల పని వేళలు మార్పు చేయాలని. పర్యవేక్షణ అధికారులుగా రెగ్యులర్ వాళ్లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ ప్రధాన కార్యదర్శి భూతం సైదులు కోశాధికారి సురేష్, సభ్యులు కట్ట వెంకటేశం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగళ నాయక్ పాల్గొన్నారు.

## "పల్లా జన్మదిన సందర్భంగా" "పలు రకాల పండ్ల మొక్కలు నాటిన" "పల్లా అభిమానులు"



మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతింది//(ఏలూరి, బాలకృష్ణ) జులై-11::జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగామద్దూరు మండలం సలాఖపూర్ గ్రామం లో, బి.ఆర్.ఎస్.పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి



ఆధ్వర్యంలో లో వారు వారి మిత్రులతో కలిసి పలు రకాల పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లడుతూ పల్లా అంటే జనగామ నియోజకవర్గ ప్రజల ఆత్మీయ భరోసా, అతనొక ధైర్యం, అన్న సమస్య అంటే ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునే మహానుభావుడు అని అటువంటి మన ఆత్మీయ వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చికిత్స అనంతరం తన నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వారు కొమురవెల్లి మల్లన్న, వేములవాడ రాజన్న, మేడారం సమ్మక్క సారలమ్మ,ల దేవాదేవతల దీవెనలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని, వారు మళ్ళీ యధావిధిగా ప్రజాక్షేత్రంలో లోకి వచ్చి ప్రజల సమస్యలను తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమం లో పల్లా అభిమానులు, రవీందర్ రెడ్డి,చంద్రశేఖర్,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరికి ఘన స్వాగతం







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేయుచున్న మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి శ్రీధర్ చౌదరి కి సూర్యాపేట హెూటల్స్ 7 వద్ద ఘన స్వాగతం పలికిన జవ్వాజి ఆనందరావు మరియు అతని మిత్ర బృందం దోర్నాల వెంకట రవి ఆవుల గురుబ్రహ్మం జిల్లేపల్లి ప్రసాద్ కర్లపూడి అప్పారావుతదితరులు.

## బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రత్మకం.

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డా భాగ్యరాజ్ హర్షం వ్యక్తం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 11:రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని బుడ్డ భాగ్యరాజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి.అన్న డిమాండ్ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మరియు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.




## నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మార్కెటింగ్ లైసెన్స్ లేకుండా నకిలీ విత్తనాలు పురుగు మందులు అమ్ముతున్న ఫర్టిలైజర్స్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోందె మల్లుదొర డిమాండ్ చేశారు. శుక్రవారం నిమ్మగూడెం మండలంలోని చింతకుప్ప గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో కొన్ని ఫర్టిలైజర్ షాపులు వారు ఎటువంటి మార్కెటింగ్ లైసెన్స్ లేకుండా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ నకిలీ విత్తనాల వల్ల అమాయక ఆదివాసి గిరిజన ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, వీటిపై వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరస సర్వేశ్వరావు, కారం విఘ్నేశ్, సంపత్ కుమార్, వీరాస్వామి, రామయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ వైద్య అధికారిగా మాధురి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ మాధురికి జిల్లా కేంద్రంలో ఉత్తమ వైద్య అధికారిగా గుర్తింపు రావడం జరిగింది.శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితాదేవి చేతులమీదుగా ఆమె ప్రశంసా పత్రాన్ని అవార్డును పొందడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత డాక్టర్ మాధురి మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు రావడం గర్భంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఉత్తమ స్టాఫ్ నర్స్ గా ఫాతిమా సాజన్ కూడా అవార్డు తీసుకోవడం జరిగింది.



## నవతరం ఆధ్వర్యంలో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన వరుణ్ సందేశ్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామానికి చెందిన పాముల లక్ష్మణ్ రావు సునీత దంపతుల కుమారుడు వరుణ్ సందేశ్ బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించినందుకు నవతరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు సామ్యూల్ నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్( గ్రామీణ వైద్యులు) ఉపాధ్యక్షులు గద్దలశ్రీనివాసరావు కార్యదర్శి సక్కుర్తి ముత్యాలరావు కుంపటి శ్రీనివాసరావు ముల్లంగి లాజరు విజయ భాస్కర్ రావు జీవరత్నం రాబట్టు జమలయ్య ప్రభాకర్ బొక్క బుజ్జిబాబు సురేష్ గద్దల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాలను అరికడదాం..

కుల్కచర్ల ఎస్సై.రమేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఇటీవల రోడ్లపై అధికంగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎస్సై.రమేష్ కుమార్ ప్రమాదాలు జరగకుండా రోడ్లపై వాహనాలను ముమ్మరంగ పోలీసులతో తనిఖీ చేయిస్తున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు,మద్యపానానికి అలవాటు పడి అధిక వేగంతో వాహనాలను నడుపుతూ రోడ్ల పైన ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాలకు గురి అయ్యి కుటుంబాలలోని తల్లిదండ్రులకు, భార్య,పిల్లలకు రోదన కలిగించరాదని పేర్కొన్నారు.

## మర్రిగూడ మండలం చర్లగూడెం గ్రామ ప్రజలు ప్రాజెక్టు పనులను నిలిపివేశారు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండలం శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో ముప్పు గ్రామమైన చర్లగూడ , నర్సిరెడ్డిగూడెంగ్రామస్తులు ప్రాజెక్టు పనులను శుక్రవారం అడ్డుకున్నారు. తమకు పూర్తి నష్టం పరిహారం ఆర్ అండ్ బి ఆర్ ప్యాకేజీ, ఇండ్ల స్థలాలు చూపించే వరకు ప్రాజెక్టు పనులను చేయనీయవ్వమని చెర్లగూడ, నర్సిరెడ్డి గూడెం గ్రామప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లపు దాస్ కేశవులు, రామకోటి, బండ నరసింహ ,వెంకటేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ కమలం చత్రపతి కేంద్రమంత్రి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

ఈరోజు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గుడ్ల రాజ్ కుమార్ దొగ్గల రవీందర్ బండారి శ్రీనివాస్ బైరెడ్డి సమ్మిరెడ్డి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు గిరవేణ ఐలయ్య యాదవ్ మండల కార్యదర్శి కనవేనా సమ్మయ్య యాదవ్ గిరవేనా కనుకయ్య బత్తుల రాజమౌళి కొండవేనశ్రీనివాస్ ఉయ్యాల రాకేష్ మేకల రాజు అభిషేక్ పుల్లూరి మహేందర్ మరియు తదితర సీనియర్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు ఆశాజ్యోతి గుండె నిండుగా కాషాయ కమలం నింపుకున్న ఈ మన జన హృదయ నేత కమల చత్రపతి తను నమ్మిన సిద్ధాంతం కోసం తన ప్రాణాలు జీవితాన్ని లెక్కచేయకుండా పోరాటం చేసే యోధుడు అహర్నిశలు భరతమాత సేవ చేయడం కోసం కృషి చేస్తున్న భరతమాత ముద్దుబిడ్డ ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయస్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందని అన్నారు




## అధికార పార్టీ నాయకుల కక్ష సాధింపు వల్లే మాకు ఇల్లు రాలేదు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఎలిజాల శిరోమణి దళిత కాలనీకి చెందిన తాము ఇల్లు లేకుండా పొలం లేకుండా కడుపేదలగా జీవనం సాగిస్తూ ఉన్నాముఇంతవరకు తెరాస లేదా కాంగ్రెస్ పార్టీల పాలనలో మాకు ఇల్లు రాలేదు ఈసారైనా మాలాంటి పేదలకు ఒంటరి మహిళకు ఇల్లు వస్తుందని ఆశగా ఎదురు చూశాం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లిస్ట్ ప్రకటించిన తర్వాత విచారణ చేయగా అధికార పార్టీకి చెందిన వారైతే మా గ్రామంలో రెండంతస్తుల బిల్డింగ్ ఉన్న వారికి ఇల్లు మంజూరు అయింది 10 నుండి 20 ఎకరాల భూమి ఉన్న రైతులకు కూడా ఇల్లు మంజూరు అయ్యాయి కొత్త రేషన్ కార్డు రాని వారికి కూడా ఇల్లు మంజూరు అయ్యాయి ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురికి కూడా ఇల్లు మంజూరు అయ్యాయి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రతి గ్రామంలో ఒంటరి మహిళలకు వికలాంగులకు ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తామంటే నిజమేనని నమ్మాము అయ్యా బట్టి విక్రమార్క కానీ మా గ్రామంలో మీరు చెప్పినట్లు జరగట్లేదు నిలవ నీడ లేని మా కుటుంబానికి దయచేసి ఇల్లు ఇప్పించగలరు మాలాంటి పేదల సమస్యను పట్టించుకోని మాకు ఇల్లు ఇప్పించాలని ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నాము.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

కుల్కచర్ల ఎస్సై.రమేష్. కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారు జామున పోలీసులు గస్తీ చేస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను కుల్కచర్ల పోలీసులు పట్టుకున్నారని స్థానిక ఎస్సై.రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అట్టి ట్రాక్టర్ డ్రైవర్ బొంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దండు రాములును విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేనికారణంగా అట్టి ట్రాక్టర్ మరియు డ్రైవర్ పైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.



## నీటిసరఫరాపునరుద్ధరణ

రేగు మల్లేశమును. అభినందించిన గ్రామస్తులు

వలిగొండ జులై 11 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని నెమలి కాలువ గ్రామంలో.నల్లా నీటి సరఫరా కి ఉపయోగించే రెండు బోరు మోటార్లు పాడవడంతో గత కొన్ని రోజులుగా నల్లా నీటి సరఫరా ఆగిపోవడం జరిగింది.. తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొన్న గ్రామస్థులు, ఈ విషయాన్ని"ప్రజా సమస్యలపై స్పందిస్తున్న. రేగు మల్లేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది..గ్రామస్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రేగు మల్లేష్ గతంలో రిపేర్ చేయించిన మోటార్లను వెంటనే మళ్లీ తన స్వంత నిధులతో రిపేర్ చేయించి ఇవ్వడమే కాకుండా స్వయంగా తన పర్యవేక్షణలో వాటిని మళ్లీ బిగించి వాడుకలోకి తీసుకురావడం జరిగింది..గ్రామస్తులు ఆనందోత్సహం ఈ సందర్భంగా గ్రామస్థులు వారి నీటి సమస్యను తన దృష్టికి తీసుకురాగానే సంకోచించకుండా ఎన్నో సార్లు పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రేగు మల్లేషన్న.ను.అభినందించడం జరిగింది.



## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మాద నవీన్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, (జులై 11)సూర్యాపేట:



జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల ఆదేశాల మేరకు 36వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపాలిటీ వందరోజుల ప్రణాళికలో భాగంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్, హనుమంతరెడ్డిని కమీషనర్ ను 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాద నవీన్ గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా సన్మానించి శాలువాతో మాట్లాడారు. ఈ కాలనీలో పాతకాలం నాటి నివాస గృహాలు ఉన్నాయని అందులో నివసించే వారికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ కార్మికుల పనితీరు చాలా బాగుందని అన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలని వాటి వలన కలిగే ఉపయోగాలను ప్రజలకు మీ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డు ప్రజలు పరిశుభ్రత పాటించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బైరు శ్రీను, కల్లూరి మురళీకృష్ణ, బొజ్జ పద్మారావు, సుధాకర్, షేక్ యాకుబ్ బి, షేక్ నజ్మ, అప్సర బి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామ పంచాయతీలో ఆషాడమాసంను పురస్కరించుకొని శుక్రవారం పోచమ్మ తల్లికి మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాల పండగ కార్యక్రమాన్ని నిర్వహించినారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ రైతులకు ఈ వర్షాకాలంలో బాగ వర్షాలు కురువాలని,పంటలు మంచిగా పండాలని అమ్మవారి యొక్క ఆశీస్సులు గ్రామ ప్రజలపై, రైతులపై ఎల్లప్పుడూ ఉండాలని గ్రామస్తులు అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య,చాపల గూడెం గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు గుంటి సాయప్ప,చిట్టెల ఎంకప్ప,గుంటి బిచ్చయ్య,గోపాల్,గాదే వెంకటయ్య,మొగులయ్య,గండి భీమయ్య,గుంటి యాదయ్య,కృష్ణా రెడ్డి, సత్యం,గండి ఈశ్వయ్య,గండి వెంకటయ్య,చిట్యాల సత్తయ్య,చిట్యాల హనుమయ్య,కొండ ఆంజనేయులు,గుంటి సాయిలు,రమణ,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# బీసీ రాజ్యాధికార సమితి

# సూర్యాపేట జిల్లా

సోషల్ మీడియా ఇంచార్జి గా ఆరాల రమేష్ యాదవ్

సూర్యాపేట: బీసీ రాజ్యాధికార సమితి సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి గా ఆరాల రమేష్ యాదవ్ ను బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మండ్లపల్లి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నియామక పత్రం అందజేశారు. అనంతరం రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిసి రాజ్యాధికారం దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఏడు దశాబ్దాల పైగా స్వతంత్ర భారత దేశంలో ఓబీసీలను ఓటు వేసే యంత్రాలుగా పాలకులు వాడుకుంటున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీసీల ఐక్యమై బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిసి ఉద్యమకారునిగా తనను గుర్తించి తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ కి, కృతజ్ఞతలు తెలిపారు.

# పేదవాడి సొంతింటికల ప్రజాప్రభుత్వంతోనే సాధ్యం

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

మద్దూరు మండలం//ప్రజాగొంతుక ప్రతినిది//(ఏలూరి, బాలకృష్ణ) జులై-11::



జనగామ నియోజకవర్గం మద్దూరు మండలంలో సంబంధిత లద్నూరు, మర్మమముల, సలాక్ పూర్, పిట్టలగూడెం, నర్సాయపల్లి, పలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో లబ్ధిదారులతో కలిసిన జనగామ మాజీ శాసనసభ్యులు మరియు డీసీసీ అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షల సాయం అందనుందన్నారు. ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు మరియు రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసి ఆ బారాన్ని రాష్ట్ర ప్రజాలపై పెట్టింది. కావున తెలంగాణ ప్రజలు గత పోసపూరిత పాలనకు ఇప్పటి ప్రజా పాలనకు వత్యాసాన్ని గమనించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మరోసారి మన కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, ఎంపిటిసి రాజేశ్వర్ రెడ్డి, మాజీ పి.ఎస్.ఎస్.సి చైర్మన్ కమిటీ రమేశ్ రెడ్డి, మండల అధ్యక్షుడు మ్యాక మల్లేష్, మాజీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్, మైనారిటీ అధ్యక్షులు శౌకత్ భాయ్, తాజ్ భాయ్, జిల్లా సీనియర్ నాయకులు రాగుల శ్రీనివాస్ రెడ్డి, బాయిని శ్రీనివాస్ మద్దూరు మండల సీనియర్ నాయకులు దాసరి పద్మా రెడ్డి, రామడుగు బాలరాజు, ఇట్టబోయిన కనక చంద్రం, పుల్లూరి రాజు, ఇప్ప నిశ్రీకాంత్ రెడ్డి, సుందరగిరి సత్యనారాయణ, మల్లారం బాబు,మండల నాయకులు గుండెగోని మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల ప్రకాశం, ఇతర మండల నాయకులు మరియు సీనియర్ కాంగ్రెస్ నేతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి నర్సింగ్ హోమ్ అనుమతి రద్దు.

ఉత్తర్వు జారీ చేసిన జిల్లా వైద్యాధికారి.




మెదక్ జిల్లా. శివంపేట మండ కేంద్రంలోని శ్రీసాయి నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ రద్దు చేస్తూ ఈనె జులై 9న డిహెచ్ఎంవో ఉత్తర్వు జారీ చేశారు. ఆర్ఎ

# శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై 11(మల్దకల్)



ఆషాడమాస శుక్రవారం సందర్భంగా మల్దకల్ శ్రీ వాసవి మాత దేవాలయం లో అమ్మవారికి మల్దకల్, గట్టు మండలం నుండి ఆర్యవైశ్యులు వడి బియ్యం వేసి సారెలు సమర్పించారు. అనంతరం కుంకుమార్చన, పల్లకి ఉయ్యాల సేవ చేశారు. ఈ కార్యక్రమాలకు అర్చకులు రవి, ప్రద్యుమ్న ఆధ్వర్యంలో జరిగగా అధిక సంఖ్యలో ఆర్యవైశు ్యలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరు నాగరాజు, బాదాం శ్రీనివాసులు, మనసాని నాగరాజు, నరహరి వెంకటేష్, ఇల్లూరు పద్మజ అశోక్ ,పళ్ళ నరసింహయ్య, గణేకల్ వీరేష్, లక్ష్మయ్య తాటికుంట పల్ల వెంకటేష్ సోమశేఖర్ పళ్ళ నర్సింహయ గంగాధర్ మనసాని అశోక్ ఎన్ వెంకటేష్, గుబ్బ వెంకటేశు గంగాధర్, నరహరి శ్రీనివాసులు ప్రదీప్ చంద్రశేఖర్, ఇల్లూరు కిరణ్ తదితరులు హాజరు అయ్యారు.

# తొట్టెల నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 11:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మన్మణి తొట్టెల నామకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్, చిట్కుల మైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, మాలల హక్కుల సాధన సమితి అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, బసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూర్ రమేష్,గొల్లపల్లి పెద్ద నరసన్న,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, బిజీఆర్ యువసేన అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి నాగరాజు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు..ప్రణవ్..

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్



– చెక్కులు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం కేసీఆర్ శిష్యరికమా?– చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో రాని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుంది.– అర్హులైన వారికి దఫల వారిగా ఇందిరమ్మ ఇళ్లు.లబ్ధిదారులకు అండగా ఉంటాం.– 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది.– పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా నియోజకవర్గంలో ఇవ్వకుండా ఇప్పుడు ధర్నాలా?– సోషల్ మీడియా మీద ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల సమస్యలపై లేదు.– నేర చరిత్ర కలిగిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.– స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.క్యాడర్ కు ప్రణవ్ సూచన.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలో చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ చేయలేదని హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎం చెక్కులు అందజేయనున్నామని అందులో భాగంగా హుజురాబాద్ మండలంలో 16 లక్షలకు పైచిలుకు విలువగల 39 చెక్కులను పంపిణీ చేశామని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదించామని హుజురాబాద్ నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,గతంలో కూడా ఇదేవిధంగా గడువు ముగిసిన చెక్కులను మరల రీవాలిడేషన్ చేసి ఇచ్చారని,ఏడు నెలల క్రితం చెక్కులను ప్రభుత్వం అందిస్తే ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ఇదేనా కేసీఆర్ శిష్యరికం అని ప్రశ్నించారు.అంతలా ఇబ్బంది ఉంటే చెక్కులు పంచకుండా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తారని అన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో అధికారులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సోషల్ మీడియాలో రిల్స్ చేయడం మీద ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని,దఫలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కేటాయిస్తామని,సాంకేతిక కారణాల వలన ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామని,త్వరలో అసంపూర్తిగా నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాములకు,అవినీతి బెదిరింపులతోనే కాలం వెల్లదీశారని అన్నారు.పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా,రెండేళ్ల ఎమ్మెల్సీగా,విప్ గా ఉండి కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచే సోయి కౌశిక్ రెడ్డికి లేక ఇప్పుడు ధర్నాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని,అందుకే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు.కౌశిక్ రెడ్డి పై కావాలని ఎవరు కేసులు పెట్టలేదని తాను చేసిన దౌర్జన్యాలతో పాటు తననడవడిక సరిగా లేదని కేసులు నమోదయాయని అన్నారు.నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారని,ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా అని ఆయన ప్రశ్నించారు?.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదు అయ్యాయని,కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు.ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకుంటే ఊళ్ళలో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఇల్లందుకుంట మండల కేంద్రంలో చెక్కులు అందజేసిన ప్రణవ్..ఇల్లందుకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్ధిదారులకు 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని,అర్హులైన అందరికి ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 12 జూలై 2025



## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

ఆలయ అర్చకులను సన్మానించిన సంకినేని వెంకటేశ్వరరావు
ప్రజా గొంతుక న్యూస్, (జులై 11)సూర్యాపేట:

గురు పూర్ణిమ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుపూజోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై ఆలయ అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ, ఎల్లంబట్ల రమేష్ శర్మ,కె, బాబ్జి శర్మ, కొండపల్లి సురేష్ శర్మ లను శాలువాతో సత్కరించి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ ప్రతి రంగంలో ఉన్నత స్థాయిలో ఉండి మనకు జ్ఞానాన్ని జీవన విలువలను అందించే ప్రతి ఒక్కరూ గురువులతో సమానం సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న అర్చకులను సన్మానించారు.అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ గురుపూజోత్సవం అంటే కేవలం పాఠశాలలో మాత్రమే చూసేవాళ్లం.. భగవంతునికి భక్తునికి అనుసంధానమైన అర్చకులను గురువుగా భావించి గురుపూజోత్సవం సందర్భంగా మమ్మల్ని సన్మానించినందుకు సంకినేని కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, పోలగాని ధనుంజయ్ గౌడ్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి ఆబిద్, మండల అధ్యక్షులు సంధ్యాల సైదులు, అలుగుబెల్లి సైదిరెడ్డి, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.




## ఇటిక్యాల యువతికి డాక్టరేట్

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 11

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల జ్యోతి చేసిన పరిశోధనలకు గాను ఉస్మానియా విశ్వావిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది."దళిత్ మూమెంట్ ఇన్ తెలంగాణ అన్ ఇంపాక్ట్ స్టడీ ఆన్ ఎర్ స్ట్ వైల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై రాజనీతి శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు, ఆర్ట్స్ కళాశాల పర్యవేక్షణలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను డాక్టరేట్ డిగ్రీని అందచేసినట్లు వివరించారు.పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు, ప్రచురించారు. ప్రస్తుతం ఈమె మంచిర్యాల లోని సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తన పర్యవేక్షకులు మరియు కుటుంబ సభ్యుల సహకారం తోనే డాక్టరేట్ సాధించానని, వారికి నా యొక్క హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, తదితరులు అభినందించారు. అలాగే డ్రీమ్స్ యూత్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రైవేట్ టీచర్లకు రెండో శనివారం సెలవు ఇవ్వాలని డిమాండ్ డివైఎఫ్ఐ ఖండన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు రెండో శనివారం సెలవు ఇవ్వాలని ఉన్న నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల యాజమాన్యాలు టీచర్లను పని కోసం పిలిపించి పాఠశాలలు నిర్వహిస్తున్నాయని డివైఎఫ్ఐ మండిపడింది. రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ధం సైదులు మాట్లాడుతూ, "ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ టీచర్లను, విద్యార్థులను శనివారమన్నా పని చేయిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఇలాంటి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.ప్రైవేట్ టీచర్లపై, విద్యార్థులపై ఒత్తిడి తెచ్చే విధంగా ప్రవర్తిస్తే, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## మానవ అక్రమ రవాణా పై అవగాహన కలిగి ఉండాలి

ఏ సిడిపిఓ రత్నకుమారి ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం




మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నప్పుడే అక్రమ రవాణాను నివారించడం సాధ్యమవుతుందని ఏ సిడిపిఓ రత్నకుమారి వ్యాఖ్యానించారు స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో స్థానిక చెన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని ముఖ్యంగా మహిళలు యువతులు బాలల ను లక్ష్యంగా చేసుకొని అక్రమ రవాణా చేస్తున్నారన్నారు ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ క్రమబద్ధమైన నేరంగా అభివర్ణించబడిందని అన్నారు కావున బాలలందరూ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండి అనుమా అనుమానస్పదమైన వ్యక్తులు ఎవరైనా సంప్రదిస్తే తక్షణమే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు లేదా స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు కిశోర బాలికలు మంచి స్పర్శ చెడుస్పర్శపై అవగాహన కలిగి ఉండాలని లైంగిక నేరాలకు గురికాకుండా సురక్షితంగా ఉంటూ చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు బాల్య వివాహ నిర్మూలనకు గ్రామస్తులందరూ సహకరించాలని పిలుపునిచ్చారు ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ అంతర్జాలాన్ని బాలలు వినియోగించడం తప్పనిసరి అయిందని కానీ మంచి కోసం బాలల అభ్యున్నతి కోసం మాత్రమే వినియోగించాలని సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగించడం వలన జరిగే నష్టాల గురించి వివరించారు అపరిచిత వ్యక్తులను అంతర్జాలంలో నమ్మవద్దని ఫేస్బుక్ వాట్సాప్ ఇంస్టాగ్రామ్ లను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ విజ్ఞాన సమపాజనుకు మాత్రమే అంతర్జాలాన్ని వినియోగించాలని హెచ్చరించారు పోలీస్ కానిస్టేబుల్ చరణ్ సింగ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు బాలలు దూరంగా ఉండాలని తెలిసి తెలియని వయసులో వాటికి బానిసలు అయితే జీవితం అంధకారమవుతుందని హెచ్చరించారు మత్తు పదార్థాలను కొనడం అమ్మడం వినియోగించడం నేరమని సమాచారం ఏదైనా ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు మానవ అక్రమ రవాణాకు మత్తు పదార్థాలు వినియోగం కూడా ఒక కారణం అవుతుందని కావున అపరిచిత వ్యక్తులు ఏదైనా ఇస్తే తీసుకోవద్దని హెచ్చరించారు అంతర్జాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఫిర్యాదు చేయాలంటే 1930 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలన్నారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ ఇ లక్ష్మీ సుజాత మాట్లాడుతూ మైచైసేస్ ఫౌండేషన్ మరియు పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాలని ఎవరూ కూడా అక్రమ రవాణాకు గురికాకూడదనే ఉద్దేశం తో నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు బాల కార్మికుల వ్యవస్థ బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాలల హక్కులపై బాలలకు అవగాహన కల్పించారు సమస్య ఏదైనా ఉంటే వెంటనే 18004198588 అన్న నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు ఇ కార్యక్రమంలో ఈ లక్ష్మీ సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు ఉదయభాస్కర్, ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ రత్నకుమారి సూపర్వైజర్ లక్ష్మీ కుమారి కానిస్టేబుల్స్ చరణ్ సింగ్, అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## ఆందోల్ మైసమ్మ అమ్మవారికి మొదటి బోనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం లోని అందోల్ మైసమ్మ బోనాల బ్రాహ్మోత్సవల సందర్భంగా శుక్రవారం రోజు మల్కాపూర్ లోని శాలివాహనులు మొదటి బోనాలు తీశారు. మహిళలు అంగరంగ వైభవం గా బోనాలు తీసి అమ్మవారి కీ మొక్కులు నెరవేర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటేష్, రామలిగేశ్వర దేవాలయం చైర్మన్ మల్కాజ్గిరి బాబు, మాజీ ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, గంగాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి..

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు
ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల



కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 19 లక్షల 46 వేల 500 రూపాయల విలువ గల 40 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

## ఘనంగా కాంగ్రెస్ పార్టీబిసి సెల్ జిల్లా అధ్యక్షునిజన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల



కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ వెంకటేష్ గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం “డ్రై డే” పాటిద్దాం

మలేరియా, డెంగ్యూ వ్యాధులను నివారిద్దాం.మున్సిపల్ కమిషనర్ రవీందర్

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల





100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ పట్టణంలోని పలు వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని మరియు వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అని తెలిపారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భముగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని ఆయన గుర్తించారు కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి.మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యవేక్షక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి : కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 11 (ప్రజాగొంతుక) :



పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతితో, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శషిరేఖ తో, యూబీడి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవరసిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీడి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్, సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం.

ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 11 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అలాగే పెండింగ్ లో ఉన్న తాజా మాజీ సర్పంచుల నిధులను విడుదల చేయాలి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేసే విధంగా ప్రభుత్వం చూడాలని, గ్రామాలలో సర్పంచులు లేక అభివృద్ధి కుంటుపడుతున్నందున తొందరగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిర్వాహకురాలు అనితను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్,గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొల్లా భారతి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ తాజా మాజీ వార్డ్ మెంబర్లు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన డిసిపి అంకిత్.

ప్రజా గొంతుక న్యూస్, చెన్నారావుపేట

వరంగల్ జిల్లా చెన్నారావు పేట పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్లోని పలు రకాల రికార్డులను పరిశీలించి, స్టేషన్ లో నమోదు అవుతున్న కేసుల గురించి తెలుసుకున్నారు. నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐశ్రీనివాస్, ఎస్సై రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.




## గ్రామదేవత పోచమ్మ ఆసిస్సులు అందరిపైన ఉండాలి

చాపల గూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామ పంచాయతీలో ఆషాడమాసంను పురస్కరించుకొని శుక్రవారం పోచమ్మ తల్లికి మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాల పండగ కార్యక్రమాన్ని నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు,పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ రైతులకు ఈ వర్షాకాలంలో బాగ వర్షాలు కురువాలని,పంటలు మంచిగా పండాలని అమ్మవారి యొక్క ఆశీస్సులు గ్రామ ప్రజలపై, రైతులపై ఎల్లప్పుడూ ఉండాలని గ్రామస్తులు అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య,చాపల గూడెం గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు గుంటి సాయప్ప,చిట్టెల ఎంకప్ప,గుంటి బిచ్చయ్య,గోపాల్,గాదే వెంకటయ్య,మొగులయ్య,గండి భీమయ్య,గుంటి యాదయ్య,కృష్ణా రెడ్డి, సత్యం,గండి ఈశ్వయ్య,గండి వెంకటయ్య,చిట్యాల సత్తయ్య,చిట్యాల హనుమయ్య,కొండ ఆంజనేయులు,గుంటి సాయిలు,రమణ,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 11 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి డివిజన్ మజీద్ బండ మెయిన్ రోడ్డులో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్ లతో కలిసి ‘రోడ్ సేఫ్టీ డ్రైవ్’ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత డ్రైవ్ ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చని, సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించవచ్చని అన్నారు. రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి, తద్వారా సురక్షితమైన రోడ్లను నిర్మించవచ్చని అన్నారు.

## పాఠశాలను మూసివేయకుండగా చూసుకోండి

గ్రామస్తులకు సూచించిన ఎంఈఓ

ప్రజా గొంతుక ప్రతినిధి జూలై 11(మల్దకల్)



ఈ సంవత్సరము విద్యార్థులు లేకపోవడము వలన మూత బడిన శేషంపల్లి ప్రాథమిక పాఠశాలనుమండల విద్యాధికారి సురేష్ శుక్రవారంఉదయం సందర్శించి సింగిల్ విండో చైర్మెన్ తిమ్మారెడ్డి,మాజీ సర్పంచ్ ప్రతాప్ ఇతర గ్రామ పెద్దలను కలిసి పాఠశాలకు విద్యార్థులను పంపినట్లయితే మళ్ళీ పాఠశాలను మూసివేయకుండా నిర్వహిస్తామని తెలియజేశారు.గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లి దండ్రులు కూడా వారి అంగీకారమును తెలపడము జరిగింది.కావున గ్రామ పెద్దలు శేషంపల్లి పాఠశాలను తిరిగి పునః ప్రారంభం చేయడానికి విద్యార్థులను బడికి పంపిస్తూ అన్ని రకాలుగా సహాయ సహకారములు అందించడానికి సిద్ధముగా ఉన్నందున పాఠశాలను సోమవారం రోజు పునః ప్రారంభము చేయడానికి అన్నీ ఏర్పాట్లు చేయడము జరిగిందని మండల విద్యాధికారి సురేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి రూపారాణి, అంగన్వాడి టీచర్ అనిత,సి ఆర్ పిపరమన్న పాల్గొన్నారు.



## సంట్రింగ్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన

మార్కెట్ కమిటీ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, (జులై 11)సూర్యాపేట:

పట్టణంలోని గాయత్రి టవర్స్ లో సూర్యాపేట సంట్రింగ్ యూనియన్ కార్యాలయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణిరెడ్డి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. నూతన కమిటీ ఎన్నిక సూర్యాపేట సెంట్రింగ్ యూనియన్ గౌర అధ్యక్షులుగా నిమ్మల వెంకన్న అధ్యక్షులుగా ఎస్కే మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా నక్కల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగోజు రాంబాబు, కోశాధికారిగా ఎస్ కె సిద్దావలి, జాయింట్ సెక్రటరీగా బండారు సైదులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సంట్రింగ్ యూనియన్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 12 జూలై 2025

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జులై 11,





పటాన్‌చెరు పట్టణంలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు.పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ కలిసి పట్టణ పరిధిలోని వివిధ కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధి దిశగా మౌలిక సదుపాయాల కల్పనపై నిరంతరం కృషి కొనసాగుతోంది. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, వీధిదీపాలు వంటి ప్రాధాన్య అంశాలపై దృష్టి సారించాము. కాలనీల్లో ఉన్న అవసరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ పనులు పూర్తయ్యాక నివాసితుల జీవన ప్రమాణాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది అని పేర్కొన్నారు. అలాగే, ప్రజల సహకారంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ , టప్ప కుమార్ , నర్సింహా రెడ్డి , సంజీవ్ రెడ్డి , ఎట్టయ్య , మాణిక్యం , నివర్తి , సత్తయ్య , శ్యామ్ , నగరాజు , భరత్ పట్టణ పురప్రముఖులు, కుల సంఘాల సభ్యులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుద్వారా రైతులకుఉపశమనం

పరిగి నియోజకవర్గం తిరుమలాపూర్ గ్రామంలో రోడ్డును ప్రారంభించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో గొల్ల అనంతయ్య మరియు గొల్ల మల్లమ్మ ఇంటి నుండి మొద్దుల కుంట్ల వరకు మట్టి రోడ్డును బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందాని తెలియజేశారు.గ్రామానికి చెందిన రైతులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి రైతుల బాధలను అర్థం చేసుకొని రోడ్డు వేయడం గర్వాంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ రైతుసోదరులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.



# నిరుపేదలను ఆపన్న హస్తంలా ఆదుకుంటున్న సిఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 11 (ప్రజాగొంతుక) :


శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహానిది ద్వారా మంజూరైన రూ.21,01,000/- ఇరవై ఒక లక్ష ఒక వెయ్యి రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డిల తో కలిసి బాధిత కుటుంబాలకి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. %ూజ% చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్, మారేళ్ల శ్రీనివాస్, బ్రిక్ శ్రీనివాస్, పురెందర్ రెడ్డి, బలరాం యాదవ్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బసంత్ రాజు,అల్లం మహేష్, వెంకట్ నాయక్, సందీప్ రెడ్డి, శివ సాగర్,పింటు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో

బి ఎల్ ఓ లకు శిక్షణ తరగతులుఉమ్మడి మండలతహసీల్దార్ బాల లక్ష్మి. జ్ఞాన జ్యోతి ప్రజా గొంతుక న్యూస్ 11 07. 2025 .



మెదక్ జిల్లావెల్దుర్తి మాసాయిపేట లా కేంద్రాలకు సంబంధించినటువంటి ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయాలని వెల్దుర్తి తాసిల్దార్ బాలలక్ష్మి మాసాయిపేట మండలం తాసిల్దార్ జ్ఞాన జ్యోతి లుఅన్నారు. శుక్రవారం వెల్దుర్తి పట్టణ కేంద్రం లోని రైతు వేదికలో, ఉమ్మడి వెల్దుర్తి మాసాయిపేట మండలాల తాసిల్దారులు జ్ఞాన జ్యోతి బాల లక్ష్మి ఆధ్వర్యంలో బిఎల్ వోలకు, ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని వెల్దుర్తి రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బాల లక్ష్మి మాట్లాడుతూ బిఎల్డీలు, తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా బిఎల్వో లకు, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యంగా గ్రామాల్లో ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే, వారి పేరును తొలగించాలని సూచించారు. ఎవరైనా మర ణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి, తిరుగుతూ సర్వే నిర్వహించి, వారి వివరా లను సేకరించాలని, ఎవరైనా పేరు నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోఅదనపు కలెక్టర్ నగేష్ నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి వెల్దుర్తి తహసీల్దార్ బాలలక్ష్మి మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి మాస్టర్ ట్రేన్నర్స్ లక్ష్మీనారాయణ, ప్రసన్నకుమార్, శివశంకర్, పాండరి, కొండల్, శ్రీనివాస్ గిర్ధావర్ నర్సింగ్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



# బిసిలకు 42 రిజర్వేషన్ లు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 % రిజర్వేషన్ లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ సూర్యాపేట పట్టణంలోని మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్, ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ఎఐసిసి సభ్యులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, క్యాబినెట్ మంత్రులు సూర్యాపేట ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అంజలి , ఒబిసి సెల్ అధ్యక్షులు రావుల రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణయం తెలంగాణలో గొప్ప సామాజిక చైతన్యాన్ని మార్పుని తీసుకుని వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కూడా బీసీలకు, పేద వర్గాలకు అండగా ఉంటుందని పేదలను కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం దాన్ని తిరస్కరించిందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగిందని తద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ ఆలి, ఓబిసి అధ్యక్షులు రావుల రాంబాబు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు, కుందమల్ల శేఖర్, అబ్దుల్ రహీం, ఆయుబ్ ఖాన్, గడ్డం వెంకన్న, మాజి కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, బైరు దుర్గయ్య గౌడ్, గండూరి రమేష్, శబరినాథ్, రుద్రంగి రవి, సాజిద్, అన్నమయ్య రాము, ఆలేటి మాణిక్యం, అన్నమయ్య రాము, మాద నవీన్ గౌడ్, బొడ్డు సాయి కృష్ణ గౌడ్, బొజ్జ సంజయ్, బైరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# రాష్ట్రస్థాయి బాలికల ఫుట్ బాల్ విజేత జట్టు నిజాంబాద్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో శుక్రవారం ఘనంగా ముగిశాయి. నిజామాబాద్ జిల్లా జట్టు విజేతగా కప్పును కైవసం చేసుకోగా ఖమ్మం జిల్లా జట్టు రెండవ స్థానంలో నిలిచింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ జి. రాజు, రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుఢ్యం పెంపొందుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, గాండ్ల సమ్మయ్య, ఏఐటీయూసీ నాయకులు అక్బర్ ఆలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం, పనాస రాజు, పిఈటి లు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.







అదరడు బెదరడు అందరికీ ఆత్మీయుడు ....
కష్టం విలువ తెలిసిన నాయకుడు.....
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి......
ఐటీసీ పేపర్ మిల్ కార్మికులకు అత్యంత సన్నిహితుడు .......
క్రాంతి నగర్ కాలనీకి వాసులకి భరోసా....
అన్న అంటే నేనున్నానని పలికే నైజాం ......
అందర్నీ తనవాళ్లుగా భావించే మంచి మనసు .......
అనునిత్యం తన జీవితం ప్రజాసేవకే అంకితం....
మమ్మల్ని ముందుండి నడిపించే నాయకుడు మా అన్న శ్రీ జి.వి రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రత్యేకంగా క్రాంతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు నుండి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాం

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఎమ్మెల్యే పల్లా కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే ప్రజా బంధువుడు అభివృద్ధి ప్రదాత అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా హైదరాబాదులో వారి నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానంతో ఇంత దూరం వచ్చి శుభాకాంక్షలు తెలియజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నామని, వారి నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చేస్తూ రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు

# లబ్ధిదారుడైన కార్యకర్త గుండెల్లో సంతోషం నిండిన వేళ..

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రతి పేదవారికి ఇల్లు ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట పట్టణంలో లబ్ధిదారుడైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జంగిటి సిద్ధులు కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడుకోడూరి మహాత్మ చారి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో బచ్చన్నపేట గ్రామంలో ఒక్కరి కూడా ఇల్లు ఇచ్చిన చరిత్ర లేదని, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదల కష్టాలను చూసి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని నేడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాతనే నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసి వారి సొంత ఇంటికాలను నెరవేర్చడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి పేదవారికి నేరుగా అందే విధంగా కృషి చేస్తుందని రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా అందిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా సందీప్, ఈదులకంటి వెంకట్ రెడ్డి, గుర్రపు బాలరాజు, యాదగిరి, దిడిగా రమేష్, దేవరకొండ రమేష్, అవధూత శ్రీనివాస్, వడ్డేపల్లి వెంకట్ రెడ్డి, తమ్ముడి మహేందర్, అట్లా నర్సిరెడ్డి జంగిటి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మా విజేత ఆసుపత్రి పై కావాలనే ఆరోపణలు

## విజేత ఆసుపత్రి యాజమాన్యం

### తప్పనిసరి పరిస్థితిలో కాన్పు చేయవలసి వచ్చింది - డాక్టర్ నవత

### మా అత్తమామల వల్ల నాకు అన్ని ఇబ్బందులే పేషంట్ నందిని

### మీడియా సమావేశంలో పెషేంట్,ఆసుపత్రి యజమాన్యం



ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్పరిగి : గర్భసంచి సమస్య ఉన్నందువలన గర్భిణీ స్త్రీ పరిస్థితి విషమంగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితిలో నొప్పులు రావడం వల్ల కాన్పు చేయవలసి వచ్చింది.విజేత హాస్పిటల్ డాక్టర్ నవత అన్నారు.శుక్రవారం పరిగి పట్టణంలోని విజేత ఆసుపత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. హనుమంతు నాయక్,నందిని కి వివాహం తర్వాత చాలా రోజుల వరకు సంతానం కలగకపోవడంతో పిల్లల కోసం విజేత ఆసుపత్రిని సాంప్రదించి సంతానం కలిగేలా చికిత్స చేయాలని కోరగా మేం అందించిన వైద్యం వల్ల రెండు నెలలకు నందిని గర్భం దాల్చింది అన్నారు.గర్భం దాల్చిన నాటినుండి మొన్నటి వరకు అన్ని రకాల స్కానింగ్ వైద్య సేవలు మా అస్పత్రిలోనే అందించాం ప్రమాదవశత్తు నందిని భర్త హనుమంతు గత 5 రోజుల క్రితం మృతి చెందిన తర్వాత చాలాసార్లు కడుపునొప్పితో ఆసుపత్రికి వస్తే ఇంజక్షన్స్ ఇచ్చి పంపించడం జరిగింది ఇట్టి విషయం నందిని అత్తమామలకు సైతం తెలుసు గర్భసంచి లూజుగా ఉన్నందు వలన తప్పనిసరి పరిస్థితిలో అబార్షన్ చేయవలసి వచ్చింది.అలా చేయకుంటే తల్లి ప్రాణాలకే ప్రమాదమని నందిని అత్తమామలతో పాటు వారి బంధువులకు కూడా చెప్పాము అప్పుడు వారు సరే అని కాన్పు చేసిన తర్వాత కావాలని గొడవ సృష్టించి డాక్టర్లపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.దాడి తర్వాత ఎంతో కొంత సెటిల్మెంట్ మాట్లాడి బాధిత కుటుంబాన్ని ఆదుకుందాం అని అనడం ఎంతవరకు సమంజసం అని డాక్టర్ నవత అన్నారు.ఇదే విషయం దాడి చేయకుండా అడిగి ఉంటే మేము బాదిత కుటుంబానికి తప్పనిసరిగా న్యాయం చేసే వాళ్ళమని ఆమె అన్నారు.మాకు పెళ్లి అయినప్పటినుండి తరచూ నా భర్త హనుమంతు లేనప్పుడు మా అత్త మామలు నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని బాధితురాలు నందిని ఆవేదన వ్యక్తం చేసింది.మా పెళ్లయిన తేదీలోనే మా తాండలో మరో ఇద్దరికి పెళ్లిళ్లు జరిగాయి వారి ఇద్దరికీ పిల్లలు కావడంతో నాకు పిల్లలు కావడం లేదంటూ..తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు.అందుకే పిల్లల కోసం డాక్టర్ నవతను సాంప్రదించి ఇక్కడ చికిత్స తీసుకోవడం వల్ల నేను గర్భం దాల్చాను నేను నాలుగో నెలలో ఉన్నప్పుడు నా భర్త హనుమంతుకు కరెంట్ షాక్ తగిలి హైదరాబాద్ నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జూలై 5న మృతి చెందడంతో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.అదే రోజు రాత్రి నాకు కడుపు నొప్పి రావడంతో ఆసుపత్రికి రావడం జరిగింది ఇలా తరచూ మూడు రోజులు ఇలానే కడుపులో నొప్పి రావడంతో మా అత్తమామలతో మా చిన్న మామతో మా అమ్మ నాన్నలతో మాట్లాడిన తర్వాతే డాక్టర్లు నాకు కాన్పు చేయడం జరిగింది.దింతో డాక్టర్,లది ఏలాంటి తప్పు లేదు అని బాధితురాలు నందిని తెలిపారు.

# అస్తవ్యస్తంగా చేగొమ్మ గ్రామం......




ప్రజాగొంతుక న్యూస్ ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామం సమస్యల వలయంలో చిక్కుకొందని దీని ద్వారా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామంలో ఏ రాజకీయ పార్టీ కూడా స్పందించకుండా మాకేంటి అన్న చందంగా వ్యవహారిస్తున్నారని సిపిఎం గ్రామ కార్యదర్శి ఉన్నం హరినాధ బాబు శుక్రవారం పత్రికా ప్రకటనలో విమర్శించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాత్రం స్థానికంగా నిధులు లేవనే పేరుతో ఉత్సవ విగ్రహంగా రావడం,వెళ్లడం తప్పితే ఏ ప్రజా సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేనే లేవని ఆగ్రహించారు.గ్రామంలో వేలాది రూ. వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని, అవి పని చేయక చాలా కాలం అయిందని అన్నారు. గ్రామంలో చిల్లర దొంగతనాలు చాలానే జరుగుతున్నాయని,ఇప్పుడు ఏకంగా పీర్ల సావిడిలో ఉన్న పీర్లు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని,దేవాలయంలో గుడి గంటలు కూడా మాయామయ్యాయని ఆవేదన చెందారు.ఈ విషయంపై అనేక మంది గ్రామస్థులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్లినా ఏ మాత్రం ఫలితం లేకుండా పోయిందని, కొద్ది మంది గ్రామస్థులు స్థానిక వాట్సాప్ గ్రూపులో ఈ విషయాన్నీ ప్రస్థావిస్తే నిధులు లేవని, సీసీ కెమెరా రిపేర్లకు 50 వేలకు పైగా ఖర్చు అవుతాయని, మీరు ఇస్తారా...? అంటూ తన స్థాయిని కూడా మరిచిపోయి గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సామాన్య సిబ్బంది వారు ప్రశ్నలు సంధించడంగమనార్హమని పేర్కొన్నారు.అనేక రోజుల తరబడి మంచి నీటి సరఫరా కావడం లేదని,ఒక వేళ అడపాదడప సరఫరా చేసిన నాలుగు బిందెలకు మించి రాని పరిస్థితి ఉందని,పారిశుధ్య సమస్య గ్రామంలో ఉందని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వీధుల్లో తిప్పడం ఎప్పుడో బంద్ అయిందని ప్రజలు వాపోతున్నారు.అదే విధంగా అనేక వీధులలో విద్యుత్ దీపాలు వెలగడం లేదన్నారు.పంచాయతీ సిబ్బంది కూడా నిధులు లేమి సాకు చూపెట్టి విధులలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ప్రజలు చర్చించుకొంటున్నట్లు చెప్పారు.చావుకు, పెండ్లికి ఒకటే మంత్రం అన్నట్టుగా అన్నింటికీ నిధులు లేవు, మేము ఏమి చేయలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని,విధులు నిర్వహించేందుకు గ్రామంలో పారిశుధ్య కార్మికులు ఉన్నారనే సంగతే గ్రామస్థులు మరిచి పోయినట్లుందని ఎద్దేవా చేశారు.గత మార్చి నెల నుండి సర్పంచ్ లేక పోవడం,ప్రత్యేక అధికారి,గ్రామపంచాయతీ కార్యదర్శి చేతుల్లో స్థానిక పరిపాలన సాగడం, పైగా నిధులలో కోత పడటంతో కార్యదర్శి కి కలిసి వచ్చిన అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి నెలకొందని,ఇప్పటికైనా చేగొమ్మ గ్రామంలో ప్రజా సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరించి, కనీస అవసరాలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.


మనసున్న
మారాజు
మంచితనానికి
మారుపేరు అన్నా
అంటే నేనున్నానని
పలికే మన క్రాంతి
నగర్ కాలనీ వైస్
చైర్మన్ శ్రీ జి.వి.రెడ్డి
అన్నగారికి
జన్మదిన శు
భాకాంక్షలు ...
ఇట్లు....
క్రాంతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ టీం
రిపోర్టర్ పెళ్లిమెల్లి సురేష్

